


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 03 సంచిక : 113 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 01-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## కాకాణితో సజ్జల ములాఖత్..

### అణచివేతతో వైసీపీ మరింత బలోపేతం

చంద్రబాబు ప్రభుత్వంపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆరోపణలు


ఏపీలో 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలవుతోందని విమర్శ

వైసీపీ నేతలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఆక్షేపణ

పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన

ప్రభుత్వ చర్యలతో వైసీపీ మరింత బలపడుతుందని వ్యాఖ్య

అరాచక పాలన ఎక్కువ కాలం సాగదని హెచ్చరిక



నెల్లూరు : వైఎస్సార్‌సీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి నెల్లూరు జైల్లో కాకాణితో ములాఖత్ అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవస్థలు కూటమి పాలనలో దారుణంగా విఫలమయ్యాయని, ఆధారాల్లేకుండానే మాజీ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డిని జైలుకు పంపించారని అన్నారు.వైఎస్సార్‌సీపీ నేతలపై వరుసపెట్టి తప్పుడు కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారు. కల్పిత కథనాలు సృష్టించి.. ఆధారాలు లేకుండానే మిగతా 2లో

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ అధికారానికి

## చిత్తశుద్ధితో ఉన్నాం


వివరాలు 2లో..

ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఈ వర్గాలకు రాజకీయ అధికారం కల్పించాలని కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జరుగుతున్న తెలంగాణ కాంగ్రెస్ ఆదివాసి కార్యకర్తల సమ్మేళనంలో భట్టి విక్రమార్క మాట్లాడారు.

# మాది పేదల ప్రభుత్వం

### అధికారంలోకి రాగానే పింఛను మొత్తాన్ని పెంచాం

లబ్ధిదారులు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి అందించేలా చర్యలు చేపట్టాం

పేదవాడికి సహాయం చేస్తే వచ్చే సంతోషం ఏ పనిలోనూ ఉండదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.

పింఛన్లు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటింటికి వెళ్లి అందిస్తున్నామని తెలిపారు.



చెయ్యేరు: పేదవాడికి సహాయం చేస్తే వచ్చే సంతోషం ఏ పనిలోనూ ఉండదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పింఛన్లు ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటింటికి వెళ్లి అందిస్తున్నామని తెలిపారు.లబ్ధిదారులు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి అందించేలా చర్యలు చేపట్టామన్నారు. మిగతా 2లో

## గొలుసుకట్టు చెరువులే వరదలకు అడ్డుకట్ట



- గొలుసుకట్టు చెరువులతోనే వరద ముప్పును ఎదుర్కోగలమని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ అన్నారు.
- వర్షపు నీరు వరద కాలువల ద్వారా నేరుగా చెరువులోకి చేరేలా ఏర్పాట్లు చేయాల్సినవసరం ఉందన్నారు.
- నగరీకరణలో చెరువులు, నాలాలు కబ్జాలకు గురి కావడంతో నగరాలు తరచూ ముంపునకు గురౌతున్నాయని అన్నారు.

గొలుసుకట్టు చెరువులతోనే వరద ముప్పును ఎదుర్కోగలమని హైడ్రా కమిషనర్ మిగతా 2లో

కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా

# గోశాలలు ఉండాలి

- గోశాలల ఏర్పాటు కోసం కమిటీ
- గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలలు
- గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు
- కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు
- నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలి

షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను ముఖ్యమంత్రి సూచించారు

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు.

మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు.

గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు.

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు.

హైదరాబాద్, : రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సీఎం రేవంత్ మిగతా 2లో




## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేద్దాం



- రాజకీయాలకు అతీతంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.
- మండలంలోని మధురానగర్‌లో ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి రూ. 2.44 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ఆయన ప్రారంభించారు.
- కేంద్ర-రాష్ట్ర సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మిగతా 2లో

## స్టీల్ దిగుమతులపై సుంకం డబుల్



విదేశీ స్టీల్ దిగుమతులపై సుంకం రెట్టింపు చేయనున్నట్లు ట్రంప్ ప్రకటన

ప్రస్తుత 25 శాతం నుంచి 50 శాతంకి పెరగనున్న టారిఫ్‌లు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశాల నుంచి దిగుమతి అయ్యే స్టీల్‌పై సుంకాలను రెట్టింపు చేయనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని మిగతా 2లో

## నైజీరియాలో వరద బీభత్సం... వంద మందికి పైగా మృతి



ఇప్పటివరకు 111 మృతదేహాలు వెలికితీసినట్లు అధికారులు వెల్లడి

మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆందోళన

పశ్చిమాఫ్రికా దేశం నైజీరియాలో భారీ వర్షాలు, వరదలు తీవ్ర విషాదాన్ని సృష్టించాయి. గురువారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మిగతా 2లో


## ఆర్ఐసీని పునరుద్ధరిద్దాం: రష్యా

రష్యా-భారత్-చైనా త్రయం బంధాన్ని పునరుద్ధరించాలని రష్యా పిలుపునిచ్చింది.




మాస్కో: రష్యా-భారత్-చైనా త్రయం బంధాన్ని పునరుద్ధరించాలని రష్యా పిలుపునిచ్చింది. లద్దాఖ్‌లో సైనిక ప్రతిష్టంభనకు సంబంధించి భారత్, చైనా అవగాహనకు వచ్చిన నేపథ్యంలో మూడు దేశాలూ మరింతగా కలసి సాగాలని మిగతా 2లో

## 'పేదలకు అండగా కూటమి ప్రభుత్వం'



- పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.
- పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మిగతా 2లో

ఇక రేషన్ షాపులలోనే

# నిత్యావసర సరుకులు

### ఇంటింటికీ అందిస్తామని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు

రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

.ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.

ఈ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు

జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు.



అమరావతి: రాష్ట్రంలోని పేద కుటుంబాలకు జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ ముఖ్యమంత్రి మిగతా 2లో

## ఏడాది పాలన.. ప్రజలకు చంద్రబాబు సర్కార్ వెన్నుపోటు



- చంద్రబాబు ఏడాది పాలన ప్రతిపక్షాలపై కక్ష సాధింపుతోనే గడిచిపోయిందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు.
- రాజమండ్రి రూరల్ బొమ్మూరులో జూన్ 4న నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమం పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు.

చంద్రబాబు ఏడాది పాలన ప్రతిపక్షాలపై కక్ష సాధింపుతోనే గడిచిపోయిందని వైఎస్సార్‌సీపీ నేత, మిగతా 2లో

## స్టీల్ దిగుమతులపై సుంకం డబుల్

ఏకంగా 50 శాతానికి పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పెంచిన సుంకాలు జూన్ 4వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉక్కు తయారీదారులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది."అమెరికాలోకి దిగుమతి అయ్యే స్టీల్‌పై సుంకాలను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచబోతున్నాం. ఈ నిర్ణయం అమెరికా స్టీల్ పరిశ్రమను మరింత సురక్షితంగా ఉంచుతుంది," అని ట్రంప్ 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. అనంతరం తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో, "జూన్ 4వ తేదీ బుధవారం నుంచి స్టీల్ మరియు అల్యూమినియంపై సుంకాలను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచడం నాకు చాలా సంతోషంగా ఉంది. మన స్టీల్, అల్యూమినియం పరిశ్రమలు మునుపెన్నడూ లేనంతగా పుంజుకుంటున్నాయి. ఇది మన అద్భుతమైన స్టీల్, అల్యూమినియం కార్మికులకు మరో గొప్ప శుభవార్త. మేక్ అమెరికా గ్రేట్ అగైన్!" అని ట్రంప్ రాసుకొచ్చారు.అమెరికా వాణిజ్య లోటును తగ్గించి, స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన విస్తృత సుంకాల పథకంలో భాగంగా, మార్చి నెలలో చాలా వరకు స్టీల్ దిగుమతులపై 25 శాతం సుంకం విధించారు. ఈ తాజా పెంపు ఆయన వాణిజ్య విధానాల్లో కీలకమైనదిగా భావిస్తున్నారు.ఈ సుంకాల పెంపు ప్రభావం దక్షిణ కొరియా వంటి దేశాలపై ఇప్పటికే కనిపిస్తోంది. మార్చి నెలలో అమెరికాకు సియోల్ నుంచి స్టీల్ ఉత్పత్తుల ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే దాదాపు 19 శాతం తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మార్చిలో అమెరికాకు కొరియా స్టీల్ ఉత్పత్తుల ఎగుమతుల విలువ 340 మిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికా సుంకాలకు ప్రతిస్పందనగా, కొరియన్ స్టీల్ తయారీదారులు కొన్ని ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నారు. హ్యుందాయ్ స్టీల్ కంపెనీ వంటివి అమెరికాలోనే తమ ఉత్పత్తిని పెంచాలని యోచిస్తున్నాయి. 2029 నాటికి లూసియానాలో 5.8 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్ ఆధారిత స్టీల్ మిల్లును నిర్మించాలని హ్యుందాయ్ స్టీల్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇది కంపెనీకి విదేశాల్లో తొలి ఉత్పత్తి కేంద్రం కానుంది.

## నైజీరియాలో వరద బీభత్సం... వంద మందికి పైగా మృతి

పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీనికి తోడు ఓ భారీ డ్యామ్ కుప్పకూలడంతో వరద ఉద్ధృతి ఊహించని విధంగా పెరిగి, పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా ఇప్పటివరకు 111 మంది మృతి చెందినట్టు అధికారిక వర్గాలు ధ్రువీకరించాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.నైజీరియాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. భారీ వరదల ప్రవాహానికి ఇళ్లు, వాహనాలు కొట్టుకుపోయాయి. అనేకమంది నివాసాలు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం సాయంత్రం నాటికి 111 మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీశాయి. వేలాది మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.నైజీరియాకు ఇలాంటి వరదలు కొత్తేమీ కాదు. గత ఏడాది సెప్టెంబరులో కూడా ఇలాంటి భయానక వరదల కారణంగా ఆనకట్టలు తెగిపోయి సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో కూడా లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. దేశంలో ఇప్పటికే బోకో హరామ్ వంటి ఉగ్రవాద సంస్థల కార్యకలాపాలు వల్ల మానవతా సంక్షోభం నెలకొంది. తాజా వరదలు ఈ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.వాతావరణ మార్పుల కారణంగానే నైజీరియా తరచూగా తీవ్ర వరదలను ఎదుర్కొంటోందని, స్వల్ప వ్యవధిలోనే అధిక వర్షపాతం నమోదై భారీ నష్టాన్ని కలిగిస్తోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుత వర్షాలు కూడా అదే కోవకు చెందినవని, ఒక్కసారిగా కుండపోత వర్షం కురవడంతో ఊహించని స్థాయిలో వరదలు సంభవించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టినా, నష్టం తీవ్రత ఎక్కువగా ఉండటంతో సాధారణ పరిస్థితి నెలకొనడానికి సమయం పట్టే అవకాశం ఉంది.

## ఆర్ఐసీని పునరుద్ధరిద్దాం: రష్యా

రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ పేర్కొన్నారు. "రష్యా-భారత్-చైనా (ఆర్ఐసీ) కార్యకలాపాల పునరుద్ధరణపై మేం ఆసక్తిగా ఉన్నాం. రష్యా మాజీ ప్రధాని యెవగనీ ప్రిమకోవ్ హయాంలో చాలా ఏళ్ల క్రితం స్థాపించిన ఆర్ఐసీ పునరుద్ధరణ కోసం వేచి చూస్తున్నాం. వాటి మధ్య గతంలో ఏకంగా 20సార్లకు మించి అత్యున్నత స్థాయి సమావేశాలు జరిగాయి. సరిహద్దులో పరిస్థితిని సుస్థిరం చేయడంపై భారత్, చైనా మధ్య అవగాహన కుదిరింది. కనుక ఆర్ఐసీ పునరుద్ధరణకు ఇదే సరైన సమయం" అని లావ్రోవ్ అన్నారు. పెర్మ్‌లో జరిగిన అంతర్జాతీయ సామాజిక, రాజకీయ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను చైనా వ్యతిరేక కుట్రలోకి లాగేందుకు నాటో ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 2020 జూన్లో గల్వాన్ సంక్షోభం అనంతరం ఆర్ఐసీ కార్యకలాపాలు నిలిచిపోయాయి.

## గొలుసుకట్టు చెరువులే వరదలకు అడ్డుకట్ట

ఏవీ.రంగనాథ్ అన్నారు. వర్షపు నీరు వరద కాలువల ద్వారా నేరుగా చెరువుల్లోకి చేరేలా ఏర్పాట్లు చేయాల్సినవసరం ఉందన్నారు.నగరీకరణలో చెరువులు, నాలాలు కబ్జాలకు గురి కావడంతో నగరాలు తరచూ ముంపుకు గురౌతున్నాయని అన్నారు. ఈ పర్యావరణం ప్రమాదాలను అంచనా వేయడం.. వాటిని తగ్గించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర, జాతీయ స్థాయి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగాలు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సులో శుక్రవారం హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ మాట్లాడారు. నగరాల్లో చెరువులు కనుమరుగయ్యాయని.. మరీ ముఖ్యంగా హైదరాబాద్‌లో 61 శాతం చెరువులు కనిపించని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ విషయాన్ని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ నిర్ధారించిందన్నారు. ఉన్న 39 శాతం చెరువులను కాపాడుకోపోతే.. అప్పుడు సంభవించే ప్రకృతి వైపరీత్యాలను అంచనా వేయడం ఎవరి తరం కాదన్నారు.ఇటీవల బెంగళూరు, ముంబయి, ఢిల్లీ వరదలు చెరువులు, నాలాల పరిరక్షణ ఆవశ్యకతను గుర్తు చేస్తున్నాయి. ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న చెరువు మీటరు లోతు నీటిని అంచనా వేస్తే 4 మిలియన్ లీటర్ల నీటిని నిలువ ఉంచుతుందని.. ఈ లెక్కన పదులు, వందల ఎకరాల పరిధిలో ఉన్న చెరువులు ఎంత నీటిని నిలువరిస్తాయో అంచనా వేయవచ్చునని అన్నారు. ఈ క్రమంలోనే నగరంలో చెరువుల పరిరక్షణకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేద్దాం

రాజకీయాలకు అతీతంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.మండలంలోని మధురానగర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ. 2.44 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేంద్ర-రాష్ట్ర సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. "రాబోయే రోజుల్లో కూడా చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను, అభివృద్ధి కార్యక్రమాలు రాజకీయాలకు అతీతంగా కొనసాగుతాయి," అని చెప్పారు."ఎన్నికల సమయంలోనే కొందరు రాజకీయ వ్యాఖ్యలు చేస్తారు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత ఐదు సంవత్సరాలు మేము అభివృద్ధి కోసం పోరాడుతాం," అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. గత పది సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధి కుంటు పడిందన్న ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో ఎంపీగా బండి సంజయ్ ఉన్నప్పుడు, అప్పటి ఎమ్మెల్యేలకు సంబంధాలు బలహీనంగా ఉండటం తో అభివృద్ధి తక్కువగా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పూర్తి సహకారాన్ని అందిస్తున్నారని, ఆయనతో కలిసి రానున్న మూడు సంవత్సరాల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'పేదలకు అండగా కూటమి ప్రభుత్వం'

పేదల పాలిట పెన్నిధిగా, నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం కె. గంగవరం మండలం కుందూరు గ్రామంలో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. పేదల అవసరాలు, సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.పేదల పక్షపాతిగా ప్రభుత్వం పని చేస్తూ అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేల పింఛను మన రాష్ట్రంలోనే ఇస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం తీవ్ర ఆనారోగ్యంతో ఉండి, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పింఛను మంజూరు చేస్తుందన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన అజెండాగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మంత్రి సుభాష్ వెంట కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలన.. ప్రజలకు చంద్రబాబు సర్కార్ వెన్నుపోటు

మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మండిపడ్డారు. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో జూన్ 4న నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. మాజీ ఎంపీ మార్గాని భరత్, మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు, పర్వతరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిన బాబు తీరును నిరసిస్తూ వెన్నుపోటు దినం నిర్వహిస్తామన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు... ఇష్టారీతిన అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని చంద్రబాబు నట్టేట ముంచుతున్నారన్నారు. ఎన్నికల హామీలపై కూటమి నేతలు కాలయాపన చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వెన్నుపోటు దినం' నిరసన కార్యక్రమం పోస్టర్‌ను భూమన కరుణాకర్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష విడుదల చేశారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చాక అరాచకాలు, హత్యలు, అన్యాయాలు చేస్తూ.. వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారంటూ మండిపడ్డారు."వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై 800 మందిపై హత్య రాజకీయాలు చేశారు. 370 మంది పైగా చనిపోయారు. కూటమి నేతలు ప్రతి నిత్యం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. లిక్కర్ కేసు ద్వారా తప్పుడు కేసులు పెట్టి, నెలలు తరబడి జైల్లో పెట్టారు. సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారు.

## కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండాలి

సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ఆదేశించారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఇవాళ అధికారులతో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. గో సంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని సూచించారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచించారు.గోశాలల ఏర్పాటు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని, కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్టు కాకుండా గోవులు మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించడంతో వీటికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించిచారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను ముఖ్యమంత్రి సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్ ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

## ఇక రేషన్ షాపులలోనే నిత్యావసర సరుకులు

పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.ఇకపై ప్రతినెలా ఒకటో తేదీ నుంచి పదిహేనో తేదీ వరకు చౌక ధరల దుకాణాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయని పవన్ వివరించారు.ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని చెప్పారు పవన్ కల్యాణ్. ప్రధాన కూడళ్లలో వాహనాలు నిలిపి సరుకులు పంపిణీ చేయడంతో ఎంతో మంది పేదలు ఇబ్బందులు పడ్డారు" అని ఆయన అన్నారు. రేషన్ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకోవాల్సి వచ్చిందని, చిరుద్యోగాలు చేసుకునేవారు సెలవులు పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మిగిలిన రేషన్ బియ్యం, ఇతర సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపిందని పవన్ తెలిపారు. ఈ విచారణలో భాగంగా వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖపట్నం ఓడరేవుల్లో పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి అక్రమాలను అరికట్టేందుకే, తిరిగి చౌకధరల దుకాణాల ద్వారానే పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన స్పష్టం చేశారు.ఈ కొత్త విధానంలో భాగంగా, దివ్యాంగులు మరియు 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పేద ప్రజలకు సక్రమంగా, సకాలంలో నిత్యావసరాలు అందేలా చూడటమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.జూన్ 1 నుంచి ప్రతీ పేద కుటుంబానికి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 8గంటల వరకు చౌక ధరల దుకాణాలు అందుబాటులో ఉంటాయన్నారు."పేదలకు రేషన్ సరకులు అందించే చౌకధరల దుకాణాలను గత ప్రభుత్వం మూసివేసింది. ఇంటింటికీ అందిస్తామని రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేశారు. ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి రెండ్రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇవ్వడంతో ఎంతో మంది పేదలు సరకులు అందక ఇబ్బందులు పడ్డారు. ఆ



వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకు సెలవులు పెట్టుకోవాల్సి వచ్చేది. మిగిలిన రేషన్ బియ్యం, సరకులను అక్రమంగా తరలిస్తున్న విషయం సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని కాకినాడ, విశాఖ పోర్టుల్లో పట్టుకుంది. వీటిని అరికట్టేందుకు చౌకధరల దుకాణాల ద్వారా పేదలకు నిత్యావసరాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరకులు అందించే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.


## కాకాణితో సజ్జల ములాఖత్..

మాజీ మంత్రి కాకాణి మీద కేసులు పెట్టి జైలుకు పంపారు. ఇది పరాకాష్టకి చేరింది. అక్రమంగా అరెస్ట్ చేస్తే.. బయటకు వచ్చాక వాళ్లు మరింత రాటు తేలుతారు. వైఎస్సార్‌సీపీలో ఉండే సీనియర్ నేతలను టార్గెట్ చేశారని మేం ముందే అనుకున్నామన్నారు. అయితే ఎంత అణగతొక్కాలని చూస్తే అంతే బలంగా వైఎస్సార్సీపీ పైకి లేస్తుందన్నారు.చంద్రబాబు దీనిని మొదలుపెట్టారు. కానీ, దీని పరిణామాలు భవిష్యత్తులో ఘోరంగా ఉండబోతున్నాయి. అన్నింటికీ సిద్ధపడే రాజకీయాల్లోకి వచ్చాం. దేనికైనా సిద్ధం. రాష్ట్రంలో సిస్టమ్ ఫెయిల్ అయ్యింది. తెనాలిలో ముగ్గురిని నడిరోడ్డుపై దారుణంగా కొట్టారని ఆయన అన్నారు. గతంలో చంద్రబాబును పక్కా ఆధారాలతో తమ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. ఆయనపై అనేక కేసులున్నాయి. లిక్కర్ కేసులో బెయిల్ మీద ఉన్న చంద్రబాబు.. మేనేజ్ చేసుకుంటూ వస్తున్నారు. వైఎస్ జగన్ అనుకుని ఉంటే చంద్రబాబును మరోసారి జైలుకు పంపేవారు. చంద్రబాబుకి రాజకీయ ఉనికి లేకుండా చేయాలని రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారు. కూటమికి పాడె కట్టాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికైనా చంద్రబాబులో మార్పు వస్తే మేలు. రాకపోతే భవిష్యత్తు భయంకరంగా ఉంటుందని హెచ్చరించారు.రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 'రెడ్ బుక్ రాజ్యాంగం' పేరుతో ఒక నూతన అప్రజాస్వామిక పాలన సాగిస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వ్యవస్థలను పూర్తిగా భ్రష్టు పట్టించి, ముఖ్యంగా పోలీసు యంత్రాంగాన్ని అదుపులో పెట్టుకుని ప్రతిపక్ష నేతలను, కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధిస్తున్నారని ఆయన ఆరోపించారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలకు పాతర వేస్తున్నారని విమర్శించారు. "మేము వస్తే రెడ్ బుక్ రాజ్యాంగం ఉంటుంది, రెడ్ బుక్ పాలన ఉంటుంది అని ఎన్నికలకు ముందే ప్రకటించారు. అదేదో మాటలకే పరిమితం అనుకున్నాం, కానీ ఇప్పుడు దాని పర్యవసానాలు చూస్తున్నాం," అని సజ్జల అన్నారు. వైఎస్ఆర్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఇటీవల నమోదు చేసిన కేసు ఈ కోవలోకే వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఏదైనా కేసులో ఆధారాలుంటే ఎంతవరకైనా వెళ్లవచ్చని, కానీ ఏమీ లేకుండా కల్పిత కథలు సృష్టించి, పాత్రలను తయారుచేసి, వాటిని తమ అనుకూల మీడియాలో రోజుల తరబడి ప్రచారం చేసి, ఆ తర్వాత వ్యక్తులను అరెస్టు చేసి కన్ఫెషన్లు రాయించుకుంటున్నారని సజ్జల ఆరోపించారు. "పదేళ్ల క్రితం నాటి సంఘటనలను కూడా ఇప్పుడు తవ్వి తీసి, విష ప్రచారంతో ప్రజల మెదళ్లలోకి ఎక్కించి, కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారు. ఇది సోషల్ మీడియా కార్యకర్తలతో మొదలై, నాయకుల వరకు పాకింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విధమైన అణచివేత చర్యల వల్ల నాయకులు, కార్యకర్తలు మరింత గట్టిగా తయారై వస్తున్నారని, వైఎస్ఆర్సీపీ మరింత బలపడుతుందని సజ్జల ధీమా వ్యక్తం చేశారు. "ఒక నెల, రెండు నెలలు నాయకులను జైల్లో పెట్టొచ్చు. కానీ వారు బయటకు వచ్చేసరికి మరింత దృఢంగా మారుతున్నారు" అని తెలిపారు. పోలీసు వ్యవస్థ ఒకసారి గాడి తప్పితే, దానిని మళ్లీ దారికి తీసుకురావడం చాలా కష్టమని, ప్రస్తుతం రాష్ట్రంలో అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని అన్నారు. తెనాలిలో జరిగిన ఘటనను, కావలి ప్రాంతంలో బహిరంగంగా అసభ్య నృత్యాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడాన్ని ఆయన ఉదహరించారు. "ఖాకీ డ్రెస్సులో గూండాయిజం కళ్ళ ముందు కనపడుతుంది. అధికారులు కొందరు ప్రభుత్వానికి తాబేదారులుగా మారి ఈ అరాచకాలకు సహకరిస్తున్నారు," అని సజ్జల దుయ్యబట్టారు.చంద్రబాబు నాయుడు ఈరోజు నాటుతున్న విత్తనాల వల్ల భవిష్యత్తులో భయంకరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన గ్రహించడం లేదని సజ్జల హెచ్చరించారు. "ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను నొక్కేందుకే ఈ టెర్రర్ క్రియేట్ చేస్తున్నారు. ఈ అరాచకాల మాటున దోపిడీ భయంకరంగా సాగుతోంది" అని ఆరోపించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి వంటి సీనియర్ నాయకులపై గురి పెట్టడం ద్వారా పార్టీని బలహీనం చేయాలని చూస్తున్నారని, అది అసాధ్యమని అన్నారు.

## మాది పేదల ప్రభుత్వం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చెయ్యేరులో సీఎం పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు."ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే పింఛను మొత్తాన్ని పెంచాం. పేదవాడి కోసం పింఛన్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్. ప్రజల ఆదాయం పెంచి అన్ని విధాలుగా ఆదుకుంటాం. అధిక పింఛన్లు ఇచ్చే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. మాది పేదల ప్రభుత్వం. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఉచితంగా మూడు వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నాం. పేదలకు మూడుపూటలా అన్నం పెట్టాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. ప్రభుత్వ యంత్రాంగం పేదల గురించే ఆలోచించాలి.ప్రతి గ్రామానికీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, స్థానిక నేతలు వెళ్లాలి. పింఛను ఇచ్చే కార్యక్రమంలో భాగస్వాములైతే సమస్యలు తెలుస్తాయి. పేదల కోసం కష్టపడుతున్నాం. చేప ఇవ్వడమే కాదు.. పట్టిచ్చే విధానం నేర్పుతాం. భర్త చనిపోతే ఆటోమేటిక్‌గా భార్యకు పింఛను ఇచ్చే వెసులుబాటును తీసుకొచ్చాం. మూడునెలల వరకు పింఛను తీసుకునే వెసులుబాటు కల్పించాం. భర్త చనిపోతే భార్య అనాథగా మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాం.వెనుకబడిన వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం పని చేస్తున్నాం. బీసీలకు సోలార్ ద్వారా ఉచితంగా ఇళ్లకు కరెంట్ ఇస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేస్తాం.98 వేల సబ్సిడీతో బీసీలకు, అగ్రవర్ణాలకు రూ.75 వేల సబ్సిడీ ఇస్తాం. బడులు తెరిచే లోపల 'అమ్మకు వందనం' పథకం కింద రూ.15వేల చొప్పున ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాపులేషన్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా సంతానం పెంచుకోవాలి. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది.. యువత క్రమంగా తగ్గిపోతోంది. ప్రజల ఆదాయం పెరగాలని కోరుకుంటున్నా. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్‌లో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. ఎవరికీ ఏ సమస్య లేకుండా అవినీతి రహితంగా పాలన సాగిస్తున్నాం. మీ ప్రభుత్వాన్ని మీరే కాపాడుకోవాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు." అని చంద్రబాబు వివరించారు.విలువలకు తిలోదకాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని పీసీసీ చీఫ్ ను దుయ్యబట్టారు.బట్ట కాల్చి మీద వేసినంత మాత్రాన అబద్ధాలు, నిజం అయిపోవని పెళ్లిలోనో, చావులోనో కలిసిన సందర్భాలో తప్ప మీరు ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, మా పార్టీని వీడిన నాయకులను గాని ఎన్నడూ వ్యక్తిగతంగా కలిసింది లేదన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ అధికారానికి చిత్తశుద్ధితో ఉన్నాం



ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఈ వర్గాలకు రాజకీయ అధికారం కల్పించాలని కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జరుగుతున్న తెలంగాణ కాంగ్రెస్ ఆదివాసి కార్యకర్తల సమ్మేళనంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు హాజరైన ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల వారు తలెత్తుకుని ఆత్మగౌరవంతో బతకాలనేది కాంగ్రెస్ లక్ష్యం అని ఈ వర్గాలను దృష్టిలో పెట్టుకునే దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ నిర్ణయించిందన్నారు. వెనుకబడిన వర్గాలను దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షమ పథకాలను రూపొందిస్తోందన్నారు.వెనుకబడిన వర్గాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూ గరిష్ట పరిమితి చట్టం చేసిందని, భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని భట్టి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో 6.70 లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేస్తే ఆ భూములను దున్నుకోకుండా అడ్డుకోవడమే కాకుండా మహిళలని చూడకుండా చెట్టుకు కట్టేసి బీఆర్ఎస్ దాష్టికాలకు పాల్పడిందని విమర్శించారు. గిరిజనుల కోసం ఇటీవలే ఇందిరాగాంధీ సౌర గిరిజల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకానికి రూ. 12,500 కోట్లు కేటాయించామన్నారు. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఈ సబ్ ప్లాన్ కు రూ. 17,169 కోట్లు కేటాయిస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు గాలికి వదిలేసిందన్నారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇవ్వలేదని ఉన్న నిధులు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ చేపట్టిన పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. దళితులు, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన భూములను బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో హస్తగతం చేసుకున్నారన్నారు. చెప్పినట్లుగా తాము అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేసి భూభారతి తీసుకువచ్చామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ పై గత పదేళ్ల బీఆర్ఎస్ ఆలోచన చేయలేదు. కానీ మేము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను పక్కా భవనాలతో నిర్మించే కార్యక్రమం చేపట్టామన్నారు.

## రేషన్ దుకాణలలో నిత్యావసర సరుకులు

# పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం నేటి నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని జగ్గంపేట నియోజకవర్గంలోజగ్గంపేట మండలం జగ్గంపేట, కిర్లంపూడి మండలం సోమవరం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు రేషన్ సరుకులనుపాత పద్ధతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని తెలిపారు.వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు.ఎండీయూ వాహనాల ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితిలో కూలీ పనులు చేసుకునే వారు పని మానేసి వాటి కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని చెప్పారు.దుకాణాల వద్ద రేషన్ సరుకులు ఇవ్వడం వల్ల వారు పదిహేను రోజుల్లో ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో నిత్యావసర సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. రేషన్ డీలర్లు ప్రజలకు సక్రమంగా బియ్యం, పంచదార తదితర వస్తువులు అందించాలని తూనికలు కొలతలలో గాని, ప్రజలకు రేషన్ ఇవ్వకపోయినా పీడీ యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను, లబ్ధిదారులు బియ్యం అమ్మితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, అత్తులూరి నాగబాబు, చదరం చంటిబాబు, జీను మణిబాబు, వీరం రెడ్డి కాశిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, ముండ్రు ఎర్రబాబు, వెంట్రా ప్రగడ రాంపండు, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులందరికి రేషన్ అందాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ "ఎం వి వి ప్రసాద్",
### మండల ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు"





కొయ్యూరు అల్లూరి జిల్లా **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన లబ్ధిదారులందరికీ అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ అందించాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రాష్ట్ర డిసిసి మాజీ చైర్మన్ ఎం వివి ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. ఆదివారం రేవల్లు, మర్రివాడ, డౌనురు, ధర్మవరం గ్రామాల్లో రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంవివి ప్రసాద్, తోట దొరబాబు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అన్ని రేషన్ షాపుల లో నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయన్నారు. ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు సాయంత్రం నాలుగు నుండి రాత్రి 8 వరకు రేషన్ షాపులు తెరిచే ఉంటాయని అన్నారు. లబ్ధిదారులకు తమకు అనుకూలమైన సమయానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యవసర సరుకులు తెచ్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే 65 ఏళ్లు పైబడిన వృద్ధులు వికలాంగులకు రేషన్ డీలర్ ద్వారా తమ ఇంటి వద్దనే రేషన్ ఇతర సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇకపై రేషన్ దుకాణాలు ఆదివారం కూడా తెరిచి ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి అందే నిత్యవసర సరుకులు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రేవల్లో సర్పంచ్ వెంకటలక్ష్మి మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, జిసిసి మేనేజర్ విజయ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజన్న దొర టిడిపి నాయకులు కొండ నాగేశ్వరరావు అప్పలరాజు, అరకు పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి సుమ్మర్ల సాంబశివరావు, మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి నియోజకవర్గ మహిళా కార్యదర్శి గర్రెంగి రాజేశ్వరి మండల మహిళా కార్యదర్శి గాం రమాదేవి డౌనురు ఉప సర్పంచ్ రాజబాబు యువ నాయకులు కీర్తి కుమార్ పండు దేవి తదితరులు పాల్గొన్నారు

# నాతవరంలో రేషన్ షాప్ ని ప్రారంభించిన

### కరక సత్యనారాయణ రాజన్న వీర సూర్యచంద్ర




అనకాపల్లి జిల్లా నాతవరం మండలం **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చౌక ధరల దుకాణం రేషన్ షాపులను పాత పద్ధతిలో యధావిధిగా ఉంచి రేషన్ డీలర్లు వద్దనే బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించినందున జూన్ 1 ఆదివారం నాతవరం మండల కేంద్రంలో గల డిపో నెంబర్ 16ని తాండవ ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన వీర సూర్య చంద్ర మండలంలో గల నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా కరక సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు చౌక ధరల దుకాణం గత ప్రభుత్వం లో మూసివేసి ఇంటింటికి అందిస్తాము అని 1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ఏదో ఒక జంక్షన్లో వాహనం నిలిపి చేసి ఇవ్వడంతో ఎంతమంది పేదలకు సరుకులు అందక ఇబ్బంది పడ్డారు ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారి పనులు మానుకొని చిరు ఉద్యోగాలకు సెలవు పెట్టుకొని వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడేది ఇప్పుడు కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల వద్ద నుండి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు నిరంతరము రేషన్ డీలర్ దుకాణం వద్ద అందించనున్నారు ఈ యొక్క చౌక ధరల దుకాణాల వద్ద ఇచ్చే సరుకులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు నేతల విజయ్ కుమార్ మాజీ ఎంపిటిసి మాణిక్యం తాండవ ప్రాజెక్ట్ డిసి నెంబర్ పారుపల్లి వరహాలు బాబ అనే దాసు నాతవరం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు శెట్టి గోపి నాతవరం మండలం ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి నాతోరీరు మండలం తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లోవ నాతవరం మండలం తాసిల్దార్ వేణుగోపాల్ ఆర్ఐ వేమల శివ నాతవరం గ్రామ రెవిన్యూ అధికారి వివిఎస్ మూర్తి అనే బాబు రెవిన్యూ సిబ్బంది కూటమి ప్రభుత్వం నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# కృష్ణ దేవి పేటలో1995-96 టెన్త్ క్లాస్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

### ఆనందోత్సవాలతో ఉల్లాసంగా ఉత్సాహంగా
### గడిపిన చిన్ననాటి స్నేహితులు



గొలుగొండ అనకాపల్లి జిల్లా **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ఉపాధ్యాయులు విద్యార్థులకు పెట్టే ముట్టికాయలు, ఉపాధ్యాయులను విద్యార్థులు ఆట పట్టించే సన్నివేశాలను వెనక వరుసలో కూర్చుని అల్లరి చేసే చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను కృష్ణ దేవి పేట జడ్పీ హైస్కూల్లో 1995 96 సంవత్సరంలో చదివిన పూర్వపు విద్యార్థులు నెమరు చేసుకుంటూ ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. ఆదివారం గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట హై స్కూల్లో ఏర్పాటుచేసిన పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆనాటి స్నేహితుడు అందరూ హాజరై చిన్ననాటి తీపి గుర్తులు నెమరు వేసుకుంటూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉల్లాసంగా ఉత్సాహంగా అందరూ సందడి చేశారు. అనంతరం రోంగల శ్రీను, తో పాటు పలువురు పూర్వపు స్నేహితులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కనువిందు అయిన కమనీయమైన సామూహిక సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ మన టెన్త్ క్లాస్ బ్యాచ్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన స్నేహితుల్లో ఎవరైనా కష్టాల్లో ఉంటే అందరూ ఆర్థికంగా అన్ని విధాల అండగా నిలిచి చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. మన టెన్త్ క్లాస్ బ్యాచ్ మిగిలిన పూర్వపు విద్యార్థుల వారందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. 30 ఏళ్లు గడిచిన అనంతరం అందరం చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని అందరూ సంబరపడ్డారు. ఇకపై తరచూ ఆత్మీయ కలయిక జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఆదివారం హై స్కూల్ ప్రాంగణమంతా పూర్వపు విద్యార్థుల సందడితో కోలాహాలంగా మారింది



# పండుగలా రేషన్ దుకాణం ప్రారంభోత్సవం.



ఆలమూరు,జూన్ **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ఎదపళ్ళలో ఆదివారం పండగ వాతావరణంలో కూటమి నాయకుల చేతుల మీదుగా రేషన్ దుకాణం ప్రారంభోత్సవం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా కూటమి నాయకులు వ్యాఖ్యానించారు. దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందుతుందని, వారు పనిగట్టుకుని దుకాణాల వద్దకు రావలసిన అవసరం లేకుండా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. ఇక ఎండియు వాహనాలు ఎప్పుడు వస్తాయా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసే పరిస్థితి లేదని, ప్రజలు తమకు తీరికగా ఉన్నప్పుడు దుకాణానికి వెళ్లి రేషన్ తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఆలమూరు తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు,పంచాయతీ సెక్రటరీ వేణి, ఉదయ్ కుమార్, రేషన్ డీలర్ పిల్లి విజయ, నాయకులు,పెదపళ్ళ తెలుగుదేశం అధ్యక్షుడు నామాల వెంకటేష్, జాస్తి భాస్కరరావు, యన్నన నాగమణి, పిల్లి సతీష్, పాలతీర్థపు శ్రీనివాస్, పిల్లి దుర్గాప్రసాద్, ఏడిద మెహర్, నెక్కంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన

### నాతవరం గ్రామ పెద్దలు

అనకాపల్లి జిల్లా నాతవరం మండలం **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా శనివారం కోటమ్మ తల్లి ఆలయం వద్ద జమీల్ సైన్యం మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో షటిల్ టోర్లమెంట్ ప్రారంభించడం జరిగింది ఈ టోర్లమెంట్ లో విజేతలుగా నిలిచిన వారికి జూన్ 3న జరిగే అమ్మవారి పండుగ రోజు స్టేజిపై మొదటి రెండవ మూడవ విజేతలుగా నిలిచిన వారికి గ్రామ పెద్దల సమక్షంలో బహుమతులు ఇవ్వబడతాయని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో నాతవరం గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు మాజీ ఎంపీపీ పారుపల్లి కొండబాబు మాజీ ఎంపిటిసి అప్పిరెడ్డి మాణిక్యం అంకంరెడ్డి రాంబాబు ఇట్టం శెట్టి సీతారాం పోలిరెడ్డి చిన్నరాజు తమ్మిశెట్టి కోటేశ్వరరావు శెట్టి రాజులు నాయుడు చింతకాయల రాజు చిటికెల రామకృష్ణ అరవ సునీల్ చీపురుపల్లి గోవింద్ శెట్టి లక్ష్మీమూర్తి పాయల స్వామినాయుడు సింగంపల్లి గణేష్ కంటే వంశీ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఫజుల్ రహమాన్ జన్మదిన వేడుకలు

### నిరుపేదలకు పండ్లు పంపిణీ






బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని మండలంలోని అల్లూరు గ్రామంలోని

బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ అల్లూరు ప్రెసిడెంట్ షేక్ ఫజుల్ రహమాన్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సొసైటీ తరఫున హెల్త్ కేర్ మెడికల్స్ అల్లూరు నిజాంపట్నం బావోజీపాలెం లోని గుడులు మసీదులు చర్చిలలో వృద్ధులు దివ్యాంగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేసినట్లు సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్ జి స్వామి ఒక్క ప్రకటనల్లో తెలిపారు. షేక్ పజల్ రెహమాన్ మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ తన పుట్టిన రోజున సుమారుగా 300 మందికి పండ్లు పంపిణీ చేసే అదృష్టం కలగటం ఆనందంగా ఉందని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయుటకు మీ అందరి సహకారం కావాలని అన్నారు కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ షేక్ పజిల్ రహమాన్ సెక్రెటరీ శ్రీనివాస్ జి స్వామి కోశాధికారి జి. శ్రీ హర్ష, గోపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సభ్యులు, హెల్త్ కేర్ మెడికల్స్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 4న రంపచోడవరం సిపిఐ రెండవ మహాసభ

### మండల సిపిఐ కార్యదర్శి "ఇరవాడ దేముడు"




కొయ్యూరు అల్లూరి జిల్లా **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 4న అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ భారత కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభ నిర్వహిస్తున్నట్లు భారత కమ్యూనిస్టు పార్టీ కొయ్యూరు మండల కార్యదర్శి ఇరవాడ దేముడు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో దేవుడు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లాలో మరింత బలోపేతానికి ఈ మహాసభలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికలే ప్రధాన ఏజెండాగా ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి, అల్లూరి జిల్లా పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. కావున అల్లూరి జిల్లాలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవుడు ఈ సందర్భంగా తెలియజేశారు.

# చెముడులంక గ్రామంలో రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభించిన నాగిరెడ్డి.



ఆలమూరు,**జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చెముడులంక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వీధిలో,గాంధీనగర్ లో రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎంపిటీసి సభ్యులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాస్), మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ జూన్ నెల ఒకటవ తేదీ నుండి అమలులోకి తెచ్చిన రేషన్ దుకాణాల వద్దే నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని,రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే సదుద్దేశంతో ఎండీయూ వాహనాలు రద్దు చేసిందని ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15 వ తేదీ వరకూ రేషన్ సరుకులను పాత పద్ధతిలోనే డీలర్లు లబ్ధిదారులకు దుకాణాల వద్ద పంపిణీ చేస్తారని వారు తెలిపారు.వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి సత్యానందం,గ్రామ టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి రాంబాబు మరియు తెలుగుదేశం,జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) కు ఎన్టీఆర్ స్మారక అవార్డు



కాకినాడ జిల్లా జగ్గంపేట**జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా విజయవాడ సిద్ధార్థ కళాశాల కళావేదికపై ఎక్సరే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వారు జగ్గంపేట గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, లైన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్, ఆర్యవైశ్య సేవా సంఘం, వనిత క్లబ్, వాసవి క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక సేవలు చేస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)కు ఎన్టీఆర్ స్మారక అవార్డు ప్రముఖ సినీ నటులు నట కిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కొత్తకొండ బాబు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని పేదవారి కి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించిన ఆ మహనీయుడి స్మారక అవార్డు అందుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. ఎన్టీఆర్ స్మారక అవార్డు అందుకున్న కొత్త కొండబాబుకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నియోజవర్గంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్, సమాచార పౌర సరఫరాల శాఖ మంత్రి గొలుసు ప్రార్థసారథి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, గద్దె రామ్మోహన్రావు, బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ద

# ఆలమూరులో రేషన్ షాప్ ప్రారంభోత్సవం.



ఆలమూరు,జూన్ **జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ంషన్ వినియోగదారులకు అనుకూల సమయాలలో రేషన్ తీసుకునే విధంగా రేషన్ షాపులను అందుబాటులోనికి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం నిర్ణయంలో భాగంగా మండల కేంద్రమైన ఆలమూరులో ఆదివారం అధికారులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో రేషన్ షాపును ప్రారంభించారు. ఆలమూరులో రేషన్ సరుకులను వినియోగదారులకు తాసిల్దార్ కేజే ప్రకాష్ బాబు, ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబు అందించి షాపును ప్రారంభించారు. ఆలమూరు మండలంలో అన్ని రేషన్ షాపులు ఈరోజు నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని వినియోగదారులు రేషన్ బియ్యంతో పాటు ప్రభుత్వం అందించే వివిధ సరుకులను పొందవచ్చునని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వంటిపల్లి సతీష్ కుమార్, ఈదల నల్లబాబు, ఈదల రాంబాబు, బైరిశెట్టి రాంబాబు, సాలి సత్యనారాయణ, కడియాల శ్రీను, చల్లా బాబి, మానేపల్లి శ్రీనివాస్, కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు 63వ పుట్టినరోజు జరుపుకుంటున్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్,







**జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గౌరవ శ్రీ ఎస్వీఎస్ అప్పలరాజు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఆ భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో మరెన్నో ఉన్నత పదవులతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే సార్ మీ.. మండపాక అప్పన్న దొర ముఖ్య గమనిక=ఎస్ వి ఎస్ అప్పలరాజు గారు పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేటలో అందుబాటులో ఉండరు. సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా వెళుతున్నారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించవలసిందిగా కోరుచున్నాము.

## చొప్పెల్ల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుచున్న ఎమ్మెల్యే బండారు.



**ఆలమూరు,జూన్ 1(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట అనంతరం ఆదివారం అమ్మవార్ని దర్శించుకున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. ముందుగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే బండారుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే బండారు కు వేదపండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ వారు ఎమ్మెల్యే బండారుకు దుశ్శాలువా కప్పి,మెమోంటోను అందజేసారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలనియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల పిడిఎస్ మేరకు రేషన్ దుకాణాలు ప్రారంభం





**సున్నిపెంట, జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రముఖ్యమంత్రి నారా ,చంద్రబాబు, నాయుడు,ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్టుగా,గత ప్రభుత్వం,తల,తోక లేకుండా తెచ్చిన ఇంటింటికీ రేషన్ పంపిణీ వ్యవస్థ నేటితో రద్దు చేసింది ఈరోజు శ్రీశైలం మండలం సున్ని పెంట లో,పి డి ఏ స్, షాపులను నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మొదటి రోజున ఎన్డీఏ కూటమి నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి చివరో, ఊరి బయటో వ్యాన్ ముందు క్యూ లైనులో నిలబడే పని లేదు. ఎప్పుడు వ్యాన్ వస్తుందా అని ఎదురు చూపులు అవసరం లేదు. ఆ వ్యాన్ కోసం, మన పనులు మానుకుని సెలవు పెట్టాల్సిన పని లేదు. అన్నిటికీ మించి బియ్యం స్మగ్లింగ్ ఇక ఉండదు. నేటి నుంచి దర్జాగా మీకు టైం ఉన్నప్పుడు మీ గ్రామంలోని రేషన్ షాపుకి వెళ్ళండి. ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ షాపులు తెరిచే ఉంటాయి.మీపని ఆపుకుని వెళ్ళాల్సిన పని లేదు. వీధి చివర లైన్ లోనుంచునే పనీ లేదు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు ఇంటి వద్దే రేషన్ పంపిణీ చేయటం జరుగుతుంది. కూటమి నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో, శ్రీశైలం మండల ప్రధాన కార్యదర్శి నాదెళ్ల సురేష్,, సీనియర్ టిడిపి నాయకులు అసుమల్లి సుబ్బారావు, మహమ్మద్ భాష, ఆశాది ప్రవీణ్ తేజ ఉమా మహేశ్వరరావు, నాగేళ్ల రూపస్, గాదం మల్లేష్%బాఖ% సుభాని, శివారెడ్డి,, జనసేన సాయి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## గొలుగొండ మండలం ఏఎల్ పురం మేజర్ పంచాయతీలో వైఎస్సార్సీపీ సమావేశం




**గొలుగొండ జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏఎల్ పురం మేజర్ పంచాయతీ సర్పంచ్ మరియు జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లోచల సుజాత ఆధ్వర్యంలో పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి,అనకాపల్లి పార్లమెంటరీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, కాకినాడ జిల్లా పరిశీలకులు డి.వి.సూర్యనారాయణ రాజు, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు, పైల రమేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో శ్రీమతి లోచల సుజాత పార్టీ అభివృద్ధి మరియు పటిష్టత కోసం తన విలువైన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. అనంతరం ముఖ్య నాయకులు ఆమెను దుస్సాల్వాతో సత్కరించి,సన్మానించారు. ఈ కార్యక్రమం పార్టీ కార్యకర్తల్లో సమన్వయాన్ని,ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషించింది.

## టిడిపి హయాం లోనే అభివృద్ధి



**క్రిష్ణగిరి జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబి సాహెబ్ అన్నారు. మండల పరిధిలోని ఆగవేలి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి అమలు చేసిన రేషన్ షాపుల వద్దనే నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో ఇంటింటికి రేషన్ అందిస్తామని మొబైల్ వ్యాన్లను ఏర్పాటు చేసి ఎక్కడో ఒకచోట ఆపి ప్రజలందరినీ వ్యాన్ వద్దకే వచ్చి నిత్యవసర వస్తువులు తీసుకునేలా చేసేవారన్నారు. దీంతో చాలామంది వ్యాన్ వచ్చిపోయే సమయం తెలియక ప్రతినెల ప్రజలు నిత్యవసర వస్తువులు తీసుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కనే వారన్నారు. మొబైల్ వ్యాన్ ల ద్వారా రేషన్ పంపిణీ పై ప్రభుత్వానికి అదనపు భారం కూడా పడుతోందని, మొబైల్ మొబైల్ వ్యాన్ల ను రద్దు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వానికి భారం తగ్గడమే కాక ప్రజలు డీలర్ల వద్ద సమయానికి నిత్యవసర వస్తువులు పొందుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ ,టిడిపి మండల కార్యదర్శి గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ను కలిసిన మండల వైకాపా కమిటీ సభ్యులు



**క్రిష్ణగిరి జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ను మండల వైకాపా నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల ఉపాధ్యక్షులుగా నియమితులైన చుంచు ఎర్రగుడి గ్రామానికి చెందిన జనార్ధన్, రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బోయ సుభాష్ ,ట్రెజరర్ గోకులపాడు గ్రామానికి చెందిన నీలకంఠ తిమ్మరాజు లతోపాటు మండల కార్యదర్శి ఎరుకల చెరువు గ్రామానికి చెందిన బోయ నాగరాజు, తొగర్చేడు గ్రామానికి చెందిన బోయ రామచంద్రుడు, చిట్యాల గ్రామానికి చెందిన బాల ఈశ్వరయ్య, మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్లు గోకులపాడు ప్రభాకర్ రెడ్డి, పింజరి చిన్న అల్లి సాహెబ్ సంగాల మాదిగ ఇమ్మానియేల్, పెద్దొడ్డి బోయ సురేష్ తదితరులు కర్నూలు నగరంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి ల ఇంటికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మండల కమిటీలో మా అందరినీ ఎంపిక చేయడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ కుటుంబానికి ఎల్లవేళలా అండదండలుగా నిలిచి పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని అన్నారు.

# వెన్నుపోటు దినం.. కదం తొక్కుదాం

మాజీమంత్రి విడదల రజిని పిలుపు

జూన్ %-%4న వెన్నుపోటు దినం పేరుతో పట్టణంలో భారీ ర్యాలీ

పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ








**చిలకలూరిపేట జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** వెన్నుపోటుకు ఆద్యుడు..వెన్నుపోటుకే ఓ ప్రత్యేకదినం అవసరాన్ని తెచ్చిన ఘనత రెండు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి విడదల రజిని విమర్శించారు. చిలకలూరిపేటలో జూన్ 4వ తేదీన వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యాన జరగనున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమ పోస్టర్‌ను పార్టీశ్రేణులతో కలిసి ఆదివారం ఆమె నివాసంలో ఆవిష్కరించారు. ప్రజల మద్దతుతో జరిగే ఈ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్ధేశం చేశారు. క్యాక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో రజిని మాట్లాడారు. 365 రోజుల్లో ఒక్కహామీ నెరవేర్చని ప్రభుత్వం. 2024 జూన్ 4న అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 'సూపర్‌సిక్స్' పాటు మరో 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఏడాది గడిచినా ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని మాజీమంత్రి రజిని అన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డనిధి, 20లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి హామీలు కేవలం ఓట్లకోసం మాయమాటలు చెప్పి ప్రజలను దారుణంగా మోసం చేశారన్నారు. ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు పైగా వాలంటీర్లు, రేషన్ వాహనాల డ్రైవర్ల ఉద్యోగాలు ఊడగొట్టారు. సంపద సృష్టిస్తా..పేదలను ధనవంతులుగా చేస్తా..అభివృద్ధిని అందలం ఎక్కిస్తానంటూ ఎన్నికల ముందు జరిగిన ప్రతి బహిరంగ సభలోనూ ప్రగల్భాలు పలికి తీరా అధికారంలోకి వచ్చాక కరెంటు బిల్లులు విపరీతంగా పెంచి, నిత్యవసర ధరలు ఆకాశాన్నంటేలా చేసి సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిచారని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇద్దరి మధ్య వ్యత్యాసం అదే!

దేశంలోనే ఏపీరాష్ట్రంలో వినూత్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజల ఖాతాల్లో నేరుగా నగదు జమచేసి పారదర్శక పాలన అందించి దేశంలోనే ఏపీరాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. సుమారు 20ఏళ్లు అధికారంలో ఉన్న చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క సంక్షేమ పథకం లేదని, బాబు అంటే మోసం..దగా.. వెన్నుపోటు..అబద్ధాలే గుర్తుకు వస్తాయని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అరాచక పాలన సాగిస్తూ..నిత్యం కల్లబొల్లి మాటలతో ప్రజలను చంద్రబాబు మభ్య పెడుతున్నారన్నారు.

### మహానాడు కాదు..మహా డ్రామా..

దేశవ్యాప్తంగా కరోనా మహమ్మరీ వేగంగా విస్తరిస్తుందని పత్రికలు గగ్గోలు పెడుతున్నా, పట్టించుకోకుండా మహానాడు నిర్వహించారన్నారు. ప్రయాణికులకు బస్సులు లేకుండా చేసి, డ్వాక్రామహిళలు, ఉపాధి కూలీలను భయపెట్టి ఆయా బస్సుల్లో మహానాడుకు తరలించా రన్నారు. మహానాడులో ఆత్మస్తుతి పరనిందలాగా సెల్ఫ్‌డబ్బా కొట్టుకోవడం తప్ప, ప్రజలకు ఏ మేలూ చేయలేదని మండిపడ్డారు. మాజీసీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడమే పార్టీ ఎజెండాగా పెట్టుకున్నారంటూ ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చాక వైఎస్సార్సీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు గల్లంతవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రతి ఒక్కరు గమనిస్తున్నారని, ప్రజాశక్తి అన్నికంటే గొప్పదని..తగిన సమయంలో ప్రజలే గుణపాఠం చెబుతారని రజిని హెచ్చరించారు. ప్రభుత్వం శాశ్వతం కాదని..ప్రజల తీర్పే శాశ్వతం అవుతుందన్నారు.

### వెన్నుపోటు దినం %-% ప్రజా గళానికి వేదిక

'జూన్ 4న జరగనున్న 'వెన్నుపోటు దినం' కేవలం నిరసన కార్యక్రమం కాదని, అది హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గళం,' అని పేర్కొన్నారు. హామీల అమలుపై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రజిని పిలుపునిచ్చారు.

# ఆత్మకూరు పేదల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి























**(ఆత్మకూర్) శ్రీశైలం జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** ప్రజా పంపిణీ వ్యవస్థ పునరుద్ధరణ, పాత పద్ధతిలోనే రేషన్ సరుకులు పంపిణీ ప్రారంభం, ఆత్మకూరు పట్టణంలోని కొత్తపేట, పెద్ద బజార్, గాంధీ పార్క్ ఏరియాల్లో రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి వృద్ధులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుడ్డా,ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిది, వెన్నుపోటు దినోత్సవం అంటూ వైసీపీ నేతలు సిగ్గులేకుండా వస్తున్నారు.. ఐదేళ్లలో మీరేం చేశారో.ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో మేమేం చేశామో చర్చకు సిద్ధమా.శిల్పా చక్రపాణి, నమ్మి ఓటు వేసిన ప్రజలకు వెన్ను పోటు పొడిచింది మీరే.. అందుకే ఘోరంగా ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలను దోచుకున్న ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదు.. ఎప్పుడూ జైలుకు పంపుతారు అని తొందర పడుతున్నా శిల్పా చక్రపాణి.నీ పేరు రెడ్ బుక్ లో ఉంది, నీకు జైలు తప్పదు.అని బుడ్డ రాజశేఖర్ రెడ్డి? అన్నారు . రేషన్ పంపిణీ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు,,,

## కృష్ణాదేవిపేటలో కామ్రేడ్ లగుడు ఎర్రమ్మనాయుడు ఘనంగా 12వ వర్ధంతి



**గొలుగొండ జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలో మాజీ ఎంపీపీ, సీపీఐ నాయకుడు కామ్రేడ్ లగుడు ఎర్రమ్మనాయుడు 12వ వర్ధంతి సందర్భంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన సేవలను,త్యాగాలను స్మరిస్తూ పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కామ్రేడ్ లగుడు ఎర్రమ్మనాయుడు సీపీఐ పార్టీలో కీలక నాయకుడిగా,సామాజిక సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడిన వ్యక్తిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వక్తలు కొనియాడారు. ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ప్రజా ఉద్యమాలను కొనసాగిస్తామని సీపీఐ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హెడ్మాస్టర్ రాజయ్య కీ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపిన శంకర్.



**యర్రగొండపాలెం జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** మార్కాపుర%శీ% మండల%శీ% రాయవరం ప్రభుత్వ ఎస్సీ పాఠశాలలో %బాఖీూ% హెడ్మాస్టర్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విమరణ చేస్తున్న మద్దెల రాజయ్య కి అభినందనలు తెలిపిన ఏపీ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ %జీూజ% డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమానికి వెంకన్న రిటైర్డ్ లెక్చరర్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజయ్య నీ అభినందించారు. .ఈ కార్యక్రమ%శీ% మార్కాపురం పట్టణంలోని కొండారెడ్డి పార్కు నందు గాలం కాశయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. బాల శంకరయ్య రిటైర్డ్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ గత 39 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి రాజయ్య పేద విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అభ్యసించేలా తన వంతు పాత్ర పోషించడాని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో పరుచూరి శంకరయ్య , రిటైర్డ్ ఎంప్లాయ్ ,గోసు సుబ్బారావు , రిటైర్డ్ టీచర్ , రిటైర్డ్ ఎస్సై రత్నం , మూర్తి , రిటైర్డ్ ఏ ఎస్సై ముస్తఫా, , డి .సుబ్బారెడ్డి తదితరులు ఉద్యోగులు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగింది.

# అవకతవకలు నిరోధించడానికే దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ : మాజీమంత్రి ప్రత్తిపాటి





**ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం సాయంత్రం దుకాణాల్లో రేషన్ అందిస్తారు..**

**దుకాణదారులే వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి రేషన్ ఇవ్వాలి**

**చిలకలూరిపేట జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** రేషన్ పంపిణీలో అవకతవకలకు అవకాశం లేకుండా రేషన్ దుకాణాల ద్వారానే ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం, పంచదార పంపిణీ చేపట్టడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 18వ వార్డులోని చౌకధరల దుకాణం-19లో రేషన్ పంపిణీని ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం మీడియాతో మాట్లాడారు. నేటినుంచి కూటమిప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ప్రారంభించిన పంపిణీ విధానం ప్రజలకు కచ్చితంగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో టీడీపీప్రభుత్వం రేషన్ సరుకుల్ని దుకాణాల ద్వారానే ప్రజలకు అందించిందని, జగన్ హాయాంలో ఆ పద్ధతి తీసేసి వాహనాలను ప్రవేశపెట్టారన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రం ఇళ్లకు వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించడం జరిగిందన్నారు. మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ జరిగినప్పుడు అందుబాటులో ఉన్న కార్డుదారులకు మాత్రమే రేషన్ ఇచ్చేవారని, వాహనం వచ్చే సమయానికి ఇంట్లో లేకపోతే, మరలా రేషన్ దుకాణం వద్దకే వెళ్లేవారన్నారు. గతప్రభుత్వంలో రేషన్ పంపిణీలో జరిగిన అవకతవకలు, తప్పిదాలను నివారించడానికే కూటమి ప్రభుత్వం మరలా పాత విధానాన్ని పునరుద్ధరించిందన్నారు.

సాంకేతిక సమస్యలు ఎదురైనా రేషన్ పంపిణీ ఆగదు..

ప్రభుత్వం లక్ష్యం నెరవేరేలా కార్డుదారులందరికీ నిర్ణీత సమయానికి రేషన్ అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, దుకాణాలకు రాలేనివారికి ఇళ్లవద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాల ఇవ్వారని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సర్వర్ పనిచేయకపోయినా, సాంకేతిక సమస్యలు ఎదురైనా కార్డుదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ పంపిణీ జరగాలని ప్రభుత్వం చెప్పిందన్నారు. రాష్ట్రంలో కోటి40లక్షలకు పైగా రేషన్ కార్డులుంటే, వాటిలో 90 లక్షల కార్డులకే కేంద్రం రేషన్ అందిస్తోందని, మిగిలిన కార్డులకు రాష్ట్రప్రభుత్వమే సొంత ఖర్చుతో అందిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. రేషన్ పంపిణీకి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజలతో మాట్లాడిన ప్రత్తిపాటి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ జరగాలని, ప్రభుత్వ ఆదేశాలప్రకారం దుకాణాలకు రాలేనివారి ఇళ్లకు వెళ్లి డీలర్లే స్వయంగా రేషన్ అందించాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మహమ్మద్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, అరెకట్ల కోటేశ్వరరావు, జాలాది సుబ్బారావు, కొండాలి శ్రీనివాసరావు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# పుల్లల చెరువులిపండుగలా రేషన్ దుకాణం ప్రారంభోత్సవం. ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు



**పుల్లల చెరువు జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** పెదపళ్ళలో ఆదివారం పండగ వాతావరణంలో కూటమి నాయకుల చేతుల మీదుగా రేషన్ దుకాణం ప్రారంభోత్సవం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా కూటమి నాయకులు వ్యాఖ్యానించారు. దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ అందుతుందని, వారు పనిగట్టుకుని దుకాణాల వద్దకు రావలసిన అవసరం లేకుండా ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. ఇక ఎండియు వాహనాలు ఎప్పుడు వస్తాయా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసే పరిస్థితి లేదని, ప్రజలు తమకు తీరికగా ఉన్నప్పుడు దుకాణానికి వెళ్లి రేషన్ తీసుకోవచ్చని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న నిత్యవసర సరుకులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కే వెంకటేశ్వర్రావు కోరారు. పుల్లలచెరువు మండల కేంద్రంలోని రేషన్ షాపులను ఆయన ఆదివారం తనిఖీ చేశారు స్టాక్ నిలువ లను, రికార్డులను పరిశీలించి రేషన్ షాపులు డీలర్లు, కార్డుదారులతో మాట్లాడారు. ఫిర్యాదులు వస్తే కరిటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపులో బయట ప్రభుత్వం అధికారులతో కూడిన ఫ్లాక్స్ ని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ పయ్యావుల ప్రసాద్. నాయకుల ఉప్పుల బహుమంతు ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ. పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు చౌకదారుల దుకాణం గత ప్రభుత్వంలో మూసివేసిన ఇంటింటికి అందిస్తామని 1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి ఇంటింటికి ఇవ్వడం మానేసి నెలలో ఒకటి రెండు రోజులు మాత్రమే ఏదో ఒక జంక్షన్ లో వాహనం నిలిపి చేసి ఇవ్వడంతో ఎంతోమంది పేదలకు సరుకులు అందక ఇబ్బంది పడ్డారు ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారి పనులు మానుకొని చిరు ఉద్యోగులకు సెలవు పెట్టుకొని వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది ఇప్పుడు కూటమి ప్రభుత్వం రేషన్ షాపులను వద్ద నుండి ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు నిరంతరం రేషన్ డీలర్ దుకాణం వద్ద అందించనున్నారు ఈ యొక్క చౌకదారల దుకాణాల వద్ద ఇచ్చే సరుకులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె. వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ ఉప్పల హనుమంతు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కో-ఆపరేటివ్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న మద్యంషాపులో

**ఎం.ఆర్.పి ధరలకు మించి అధికధరలకు మద్యంవిక్రయం నిద్రమత్తులో ప్రభుత్వ అధికారులు.**



**యానం జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గం గిరియాంపేట గ్రామంలో కో-ఆపరేటివ్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న మద్యం దుకాణంలో ఎమ్మార్పీ ధరలకు (గరిష్ట చిల్లరధర)మించి అధికధరలకు మద్యం విక్రయిస్తున్న కో- ఆపరేటివ్ సంస్థ ఉద్యోగి దెయ్యాల దేవానందం,చూసి చూడనట్లు చోద్యం చూస్తున్న డిప్యూటీ తహసిల్దార్ రెవిన్యూ,తూనికలు కొలతలు శాఖ, ప్రాంతీయ పరిపాలన అధికారులా?... సామాన్యప్రజలకు అందుబాటులో ఉండవలసిన యానాం కో-ఆపరేటివ్ సంస్థ ద్వారా గిరియాంపేటలో ఉన్న మద్యం- దుకాణంలో ఎమ్మార్పీ ధరలకు (గరిష్ట చిల్లరధర) మించి అధిక-దరలకు మద్యం విక్రయించడం ఏమిటని మద్యం కొనడానికి వెళ్లినవ్యక్తి మద్యం విక్రయిస్తున్న కో-ఆపరేటివ్ ఉద్యోగి దెయ్యాల దేవానందంను ప్రశ్నించగా,ఇది యానంకి సంబంధించిన మద్యం దుకాణంకాదని మేము ఎమ్మార్పీ ధరలకు (గరిష్ట చిల్లరధర) విక్రయించబోమని, యానాం సంబంధించిన రేట్లు ఇక్కడ-ఉండవని, ఇది హోల్-సేల్ షాప్ కాదు రిటైల్-షాప్ అని మీరు ప్రాంతీయ పరిపాలనాధికారికి ఫిర్యాదుచేస్తారో ఎవరికి ఫిర్యాదు చేస్తారో చేసుకోండని ఇక్కడ ఏమీలేనిది బీరు మా-మీద వలగబోసావు నీమీద కేసు పెడతామని మద్యం విక్రయించిన వ్యక్తిని భయభ్రాంతులకు గురిచేసిన మద్యం షాపు ఉద్యోగి దెయ్యాల దేవానందం. ఈ అధికధరల విక్రయంలో అధికారుల హస్తం కూడా ఉన్నదని మద్యం కొనడానికి వచ్చిన ప్రజలు వాపోయారు. అధికధరలకు మద్యం విక్రయించిన ఉద్యోగి దెయ్యాల దేవానందం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని మందుబాబులు (టాక్స్ పేయర్స్) తెలిపారు.. వినియోగదారుల రక్షణచట్టం 1986 ప్రకారం ఎమ్మార్పీధర కంటే ఎక్కువధరకు అమ్మటం చట్టవిరుద్ధం, ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువధరకు విక్రయిస్తే ప్రభుత్వఅధికారులు విక్రయించిన వారిపై జరిమాన విధించాలని, అధికధరలకు అమ్మిన వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకోవాలని, విక్రయ లైసెన్సును రద్దు చేసి అధికధరలు విక్రయించిన వారిపైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని దీనికి సంబంధించి వినియోగదారుల రక్షణ చట్టం యాక్ట్ 1986 ద్వారా అధిక ధర విక్రయించిన దెయ్యాల దేవానందం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు బాటసారులు-మద్యం

# తెరవే రెండవ జిల్లా మహాసభలు విజయవంతం...










**ఆద్యకళను పరిరక్షించుకోవాలి..**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగింది. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష,సాహిత్యం,సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు.గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ,గిరిజన,జానపద కళాఖండాలు,పనిముట్లు,సంగీత వాధ్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు.అలాంటి ఆధ్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తేరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం,ప్రజాస్వామ్యవాదులు, కవులు,రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ తేరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తుందని,మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు.తేరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తేరవేను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు,రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో కవులు కలాలతో చైతన్య పరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.తెరవే తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే తెలంగాణ అస్తిత్వ,భాషా,సంస్కృతుల పరిరక్షణకు పూనుకోవాలని సూచించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖంగా ఉన్నారని తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని దేశ సహజ వనరుల్ని,అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయటానికే ఆదివాసుల హక్కులను కాలరాస్తూ,మానవ హననానికి పూనుకున్నదని తెలిపింది.కవులు,రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరవే వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు మరియు గాజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు,ఉదారి నారాయణ,జి లచ్చయ్య,యాదగిరి ఆడేపు లక్ష్మణ్ ,ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం,నర్సింహారెడ్డి, మోహన్,లింగం,రామచంద్రం, విజయశ్రీ, మోహన్ రాజ్, రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

## టీడీపీ నాయకుడు కట్టా వేణు నీ పరామర్శించిన : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** రూరల్ మండల పరిధిలోని వేలూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వేణు మాతృమూర్తి కట్టా కిష్టాయమ్మ ఇటీవల మరణించడం జరిగింది, నేడు వారింటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా , నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మదన్ , మురకొండ మల్లిబాబు షేక్ జానీ బాషా , షేక్ అజార్ మరియు మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## నష్టపరిహారం ఇవ్వక పోతే పనులు నిలిపివేస్తం

**బాధితుల ఆందోళన**



**జి.మాడుగుల, జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** నేషనల్ హై వే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని వంజరి గ్రామంలో ఆదివారం నిరాశన చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ మాట్లాడుతూ. వంజారిలో 50 కుటుంబాలకు ములకాయ పుట్టులో 40 కుటుంబాలకు కడగడ్డ గ్రామంలో 10 కుటుంబాలకు వరిగెలపాలెం గ్రామం లో 10 కుటుంబాలకు నష్టపరిహారం ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. వీటికి సంబంధించి స్పందనలో కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చిన ఉపయోగం లేదని,. గతంలో సుమిత్ కుమార్ కలెక్టర్ ఉన్నప్పుడు రెవెన్యూ హార్టికల్చర్ ఫారెస్ట్ అధికారులతో కమిటీ వేసి చర్చించి. యు ఆర్ ఎఫ్ పట్టాలు 1985. సంవత్సరంలో ఇచ్చిన పొజిషన్ సర్టిఫికెట్లు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలకు ఉన్న వాళ్లకు ఇదివరకు సాగులో ఉన్న వాళ్లకు నష్టపరిహారం ఇస్తామని. జిపిఎస్ సర్వే చేసి తర్వాత రోడ్ పార్మేషన్ చేసి ఇప్పటికీ 2 సంవత్సరాలు అయినా కూడా ఇప్పటికి నష్ట పరిహారం ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. ఈ రెండు సంవత్సరాలు వరి కాఫీ మిర్యాలు మామిడి తోటల ఆదాయం నష్టపోయామని ఎన్నిసార్లు చెప్పినా పై అధికారులు స్పందించకపోవడం చాలా విడ్డూరమన్నారు ఇప్పటికైనా పై అధికారులు కలెక్టర్ గారు చొరవ తీసుకొని మాకు నష్టపరిహారం ఇవ్వకపోతే ఈనెల 5వ తేదీ నుండి మా గ్రామాల్లో రోడ్డు పనులు చేయకుండా అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి బాధితులసంఘం మండల కన్వీనర్ వంజరి సీతారాం నాయుడు కో కన్వీనర్ వంజరి శ్రీను, వంజరి చిరంజీవినాయుడు, జర్తా బాబురావు వంజరి వెంకటలక్ష్మి, వంజరి కనకాలమ్మ,మఱ్రి హరిబాబు, కీల్లో భాస్కరరావు, వంజరి భారతమ్మ, బెన్నలింగం, కళ్యాణ%శీ% పాల్గొన్నారు.

## నాతవరంలో శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామంలో గ్రామ ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ కోటమ్మ అమ్మవారి పండుగ మూడేళ్లకు ఒకసారి జరపటం ఆనవాయితీగా వస్తున్న తరుణంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు సహాయ సహకారాలతో అమ్మవారి పండగ జూన్ రెండవ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభించి రాట్ల సంబరం లో ఊరేగింపుగా పురవీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయం వద్దకు మొదటి రోజు చేరుకొని జూన్ మూడో తేదీ మంగళవారం మీకు జామునే అమ్మవారి గుడి ముంగట రాట్లను ఉయ్యాల గా తయారుచేసి అమ్మవారికి అభిషేకములు పూజలు నిర్వహించి భక్తులు ఎటువంటి అసౌకర్యం లేకుండా కట్టుదిట్టమైన భద్రత తో ఏర్పాటు చేసి నాతవరం గ్రామం పురవీధుల్లో గత ఐదు రోజుల నుండి విద్యుత్ కాంతులు వెదజలుచున్నాయి అనంతరం మంగళవారం రాత్రి నాతవరం పురవీధుల్లో ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఎడ్ల బళ్ళు పోటులు నిర్వహిస్తున్నట్టు అనంతరం విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని గ్రామ పురవీధుల్లో ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమాలను గ్రామ ప్రజలు భక్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బంధువులు సహకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరు చున్నారు

## ఇకపై రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణి, %MDU% వాహనాలకోసం ఎదురు చూసే అవసరం లేదు : ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు



**పుల్లలచెరువు జూన్ 01 (అఖండ భూమి న్యూస్):** లిశతకోడు రేషన్ షాప్ నంబర్ 6 లో నేటి నుండి కూటమి ప్రభుత్వం ప్రారంభించిన రేషన్ షాప్ వద్దనే బియ్యం పంపిణి కార్యక్రమంలో. అనంతరం కార్డుదారులకు బియ్యం, సరుకులు పంపిణి చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో %వీణఖ% వ్యవస్థను తీసుకువచ్చి పోరసరఫరాల వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల కష్టాలను గుర్తించి తిరిగి రేషన్ షాప్ ల ద్వారా బియ్యం పంపిణి కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. కార్డుదారులు బియ్యం వాహనం కోసం ఎదురు చూసే అవసరం లేదని వారికి ఇష్టమైన సమయంలో రేషన్ తీసుకోవచ్చని తెలిపారు. వికలాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ తీసుకునే వెసులుబాటు కూటమి ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. త్వరలోనే సూపర్ 6 హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో %ఎ=ా% రామయ్య గారు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు రావెళ్ళ హరిబాబు డీలర్ బాణాల పిచ్చయ్య వేముల నాగేశ్వరరావు ఉప్పు ఏడుకొండలు అన్నంగి పేరయ్య అన్నంగి చిన్న వీరయ్య షేక్ హుస్సేన్ %ూ%.వీర వెంకటేశ్వర్లు %%.బసవయ్య మరియు మరియు

## రేషన్ మాఫియా ని అరికట్టడానికి చౌక ధరల దుకాణం వద్దే రేషన్



**తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కలకోట కిషోర్ రెడ్డి**

బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో జూన్ 01 (అఖండ భూమి న్యూస్): రేషన్ మాఫియా ని అరికట్టడానికి చౌక ధరల దుకాణం వద్దే రేషన్ తీసుకోవాలి అని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న రేషన్ కార్డుదారులకు పిట్టల వాని మండలంలోని కోమలి గ్రామంలో బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కలకోట కిషోర్ రెడ్డి రేషన్ పంపిణీ ని దగ్గరుండి పరిశీలించి అందజేశారు

## చొప్పెల్ల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుచున్న బిజెపి ఎమ్మెల్సీ సోము.



**ఆలమూరు, జూన్ 1(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట అనంతరం ఆదివారం అమ్మవార్ని దర్శించుకున్న బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు.ముందుగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్సీ సోముకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఎమ్మెల్సీ సోముకు వేదపండితులు ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆలయకమిటీ వారు ఎమ్మెల్సీ సోముకు దుశ్శాలువా కప్పి,మెమోంటోను అందజేసారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వెల్దుర్తి లో అడ్డగోలు సుంకం వసూలు



బెంబేలెత్తుతున్న వ్యాపారస్తులు... పట్టించుకోని పంచాయతీ అధికారులు..

**వెల్దుర్తి / కర్నూలు జూన్ 01 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు సుంకం వసూలు దారులు అడ్డగోలుగా అధిక డబ్బును వసూలు చేస్తున్న ఘటన వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ నందు చోటుచేసుకుంది. వ్యాపారస్తులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. వెల్దుర్తి పట్టణం నందు దాదాపు నాలుగు సంవత్సరముల నుండి సుంకమసులు దారులు దౌర్జన్యంగా, అడ్డగోలుగా, నిర్దిష్టమైన ధరకు వసూలు చేయకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు వ్యాపారస్తులు మీడియాకు తెలుపుతున్నారు. పంచాయతీ అధికారులు గజిట్ ప్రకారంగా వసూలు చేయమని ఆదేశాలు జారీ చేస్తే.. వాటికి విరుద్ధంగా అధిక సుంకం వసూలు పాల్పడుతున్నారని విమర్శలు లేకపోలేదు. పంచాయతీ కార్యాలయం నందు సుంకం వస్తువులు చేస్తున్నటువంటి ప్రతి పశువులు దారుడు ఎక్కడపడితే అక్కడ వసూలు చేస్తూ ప్రజలను వ్యాపారస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. సుంకం వస్తువులు దారుల పైన స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసిన దాఖలాలు లేకపోలేదు. సుంకం వసూలు దారులపై మేజర్ గ్రామపంచాయతీ అధికారులు సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేకమైన చర్యలు తీసుకొని సుంకం వసూలు దారులపై చర్యలు తీసుకొని వ్యాపారస్తుల కు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మీ భార్య పేరు మీద ఇల్లు కొంటున్నారా? ఇలా రిజిస్టర్ చేసుకోండి.. లక్షల రూపాయలు ఆదా!



ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు అమ్మకపు ధరలో కొంత శాతంగా స్టాంప్ డ్యూటీ చెల్లించబడుతుంది. మహారాష్ట్రలో ఈ రేటు సాధారణంగా పురుషులకు 6 శాతం వరకు ఉంటుంది. అయితే ఇల్లు ఒక మహిళ పేరు మీద రిజిస్టర్ చేయబడితే వారికి రేటు.. ప్రస్తుత ద్రవ్యోల్బణ యుగంలో ఇల్లు కొనడం అనేది ఒక సాధారణ వ్యక్తి జీవితంలో అతిపెద్ద ఆర్థిక అడుగు. అటువంటి పరిస్థితిలో మీరు కొన్ని ప్రభుత్వ ప్రోత్సాహకాలను సరిగ్గా ఉపయోగించుకుంటే ఇల్లు కొనేటప్పుడు లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు. ముఖ్యమైన మార్గాలలో ఒకటి ఇంటిని నేరుగా భార్య లేదా ఏదైనా స్త్రీ పేరు మీద నమోదు చేయడం మహిళలను ప్రోత్సహించడానికి, వారి ఆర్థిక భాగస్వామ్యాన్ని పెంచడానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో సహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు గృహ కొనుగోళ్లపై స్టాంప్ డ్యూటీలో ప్రత్యేక ఉపశమనం కల్పించాయి. ముఖ్యంగా మహారాష్ట్రలో మహిళా కొనుగోలుదారులకు స్టాంప్ డ్యూటీపై 1 శాతం తగ్గింపు అందిస్తోంది. ఈ మొత్తం చిన్నదిగా అనిపించినప్పటికీ, కోట్ల విలువైన లావాదేవీలలో లక్షల రూపాయలు ఆదా చేయవచ్చు.

### స్టాంప్ డ్యూటీ మినహాయింపు అంటే ఏమిటి?

ఇల్లు కొనుగోలు చేసేటప్పుడు అమ్మకపు ధరలో కొంత శాతంగా స్టాంప్ డ్యూటీ చెల్లించబడుతుంది. మహారాష్ట్రలో ఈ రేటు సాధారణంగా పురుషులకు 6 శాతం వరకు ఉంటుంది. అయితే ఇల్లు ఒక మహిళ పేరు మీద రిజిస్టర్ చేయబడితే వారికి రేటు 5 శాతం మాత్రమే. ఉదాహరణకు ఒక ఇంటి విలువ రూ.50 లక్షలు అయితే పురుష కొనుగోలుదారుడు రూ.3 లక్షలు స్టాంప్ డ్యూటీ (6%) గా చెల్లించాలి. కానీ అదే ఇంటిని ఒక మహిళ పేరు మీద కొనుగోలు చేస్తే, అప్పుడు సుంకం రూ. 2.5 లక్షలు (5%) మాత్రమే. అంటే రూ.50 వేలు ఆదా అవుతుంది.

**ఈ ప్రయోజనాలను పొందడానికి కొన్ని షరతులు:**

ఇల్లు పూర్తిగా స్త్రీ పేరు మీద రిజిస్టర్ అయి ఉండాలి.

కొన్ని రాష్ట్రాల్లో ఉమ్మడి యాజమాన్యం విషయంలో కూడా పాక్షిక మినహాయింపు లభిస్తుంది.

ఒక మహిళ పేరు మీద ఇల్లు కొనుగోలు చేసి కొన్ని సంవత్సరాల తర్వాత మరొకరి పేరు మీదకు బదిలీ చేసినట్లయితే మినహాయింపును రద్దు చేయవచ్చు.

**ఇతర ప్రయోజనాలు:**

చాలా బ్యాంకులు మహిళా గృహ కొనుగోలుదారులకు తక్కువ వడ్డీ రేట్లకు గృహ రుణాలను అందిస్తున్నాయి.

ఇంటిపై స్త్రీ పేరు ఉండటం వల్ల భవిష్యత్తులో ఆదాయం ఆధారంగా పన్ను ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది.

మహిళా సాధికారత ప్రోత్సహించబడుతుంది. అలాగే ఇంట్లో వారి హక్కులు పెరుగుతాయి.

**ఇలా రిజిస్టర్ చేసుకోండి:**


ఇల్లు కొనే ముందు రిజిస్ట్రేషన్ కి వెళ్ళే ముందు ఎవరి పేరు మీద యాజమాన్యం కావాలో నిర్ణయించుకోండి. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సమయంలో మీరు మహిళా కొనుగోలుదారు అని పేర్కొనండి. అలాగే సంబంధిత డాక్యుమెంట్లతో పాటు డిస్కౌంట్ కోసం దరఖాస్తు చేసుకోండి.

## ఏసీని స్లీప్ మోడ్‌లో పెడితే విద్యుత్ బిల్లులు తగ్గుతుందా?



మరోవైపు, మీరు ని స్లీప్ మోడ్‌లో నడుపుతున్నప్పుడు, థర్మోస్టాట్ ఉష్ణోగ్రత స్వయంచాలకంగా గరిష్ఠంగా 2 కి పెరుగుతుంది. అయితే, రాత్రిపూట బయట ఉష్ణోగ్రత కూడా తగ్గుతుంది. అందుకే ఇది మిమ్మల్ని ప్రభావితం చేయదు. ఈ మోడ్‌లను బాగా అర్థం చేసుకోవడానికి, మీరు రెండింటినీ.. ఎయిర్ కండిషనర్లు ప్రధానంగా 6 మోడ్‌లను కలిగి ఉంటాయని మీకు తెలిసి ఉండవచ్చు. ఇందులో స్లీప్ మోడ్, ఎనర్జీ సేవర్ మోడ్ కూడా ఉన్నాయి. అందుకే స్లీప్ మోడ్ నిజంగా విద్యుత్తును ఆదా చేస్తుందా? అలాగే, స్లీప్ మోడ్ ఎనర్జీ సేవర్ మోడ్ కంటే ఎలా భిన్నంగా ఉంటుందో తెలుసుకుందాం. స్లీప్ మోడ్, ఎనర్జీ సేవర్ మోడ్ మధ్య తేడాను గుర్తించలేకపోవడం వల్ల, రాత్రిపూట ఏసీని ఏ మోడ్‌లో నడపాలో ప్రజలకు అర్థం కాదు. మీకు కూడా అలాంటి గందరగోళం ఉంటే ఏసీలో ఈ రెండు లక్షణాల మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకుందాం. స్పిపింగ్ మోడ్ అనేది రాత్రిపూట ఉపయోగించేది. ఈ సెట్టింగ్‌లో థర్మోస్టాట్ ఉష్ణోగ్రత గరిష్టంగా 2 గంటల పాటు ప్రతి గంటకు 0.5 లేదా 1 డిగ్రీ పెరుగుతుంది. అదే సమయంలో ఎనర్జీ సేవర్ మోడ్ విద్యుత్తును ఆదా చేయడం కోసం. ఎందుకంటే ఏసీ అనేది ఎక్కువ విద్యుత్తును వినియోగించే ఎలక్ట్రానిక్ పరికరం. దీని కారణంగా వేసవిలో విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తుంటుంది. అందువల్ల బిల్లును తగ్గించడానికి, తయారీ కంపెనీలు లలో ఈ మోడ్‌ను అందిస్తున్నాయి. ఏసీ ఎనర్జీ సేవర్ మోడ్‌లో నడుస్తున్నప్పుడు విద్యుత్తును ఆదా చేయడానికి కంప్రెసర్ తరచుగా ఆఫ్ అవుతుంది. మరోవైపు స్లీప్ మోడ్‌లో థర్మోస్టాట్ ఉష్ణోగ్రత ఎక్కువగా సెట్ చేస్తే విద్యుత్ వినియోగం తగ్గుతుంది. థర్మోస్టాట్ ఉష్ణోగ్రత తక్కువగా ఉంటే, విద్యుత్ వినియోగం అంత ఎక్కువగా ఉంటుంది. థర్మోస్టాట్ ఉష్ణోగ్రత అంటే మీరు మీ ని నడిపే ఉష్ణోగ్రత. ఉదాహరణకు.. మీరు 18? వద్ద %ూజ% నడిపితే విద్యుత్ బిల్లు ఎక్కువగా ఉంటుంది. మీరు 24? వద్ద ఏసీ నడిపితే బిల్లు తక్కువగా ఉంటుంది. ఎనర్జీ సేవర్ మోడ్, స్లీప్ మోడ్ రెండూ విద్యుత్తును ఆదా చేస్తాయి. స్లీప్ మోడ్ రాత్రిపూట మాత్రమే ఉపయోగించబడుతుంది. అయితే ఎనర్జీ సేవర్ మోడ్‌ను ఎప్పుడైనా ఉపయోగించవచ్చు. ఎనర్జీ సేవర్ మోడ్‌లో ని నడపడం ద్వారా, కంప్రెసర్ తరచుగా ఆపివేయబడటం ద్వారా ఇది కూలింగ్‌ను తగ్గిస్తుంది. అందువల్ల, మీరు ఏసీ పూర్తి ఆనందాన్ని పొందలేరు. మరోవైపు, మీరు ఏసీని స్లీప్ మోడ్‌లో నడుపుతున్నప్పుడు, థర్మోస్టాట్ ఉష్ణోగ్రత స్వయంచాలకంగా గరిష్ఠంగా 2ళీకి పెరుగుతుంది. అయితే, రాత్రిపూట బయట ఉష్ణోగ్రత కూడా తగ్గుతుంది. కాబట్టి ఇది మిమ్మల్ని ప్రభావితం చేయదు. ఈ మోడ్‌లను బాగా అర్థం చేసుకోవడానికి, మీరు రెండింటినీ ఒక్కొక్కటిగా పరీక్షించి, మీకు బాగా సరిపోయే దానిపై రాత్రిపూట మీ మోడ్‌ను అమలు చేయవచ్చు.

## ప్రపంచంలోనే మొట్ట మొదటి డాల్బీ అట్మాస్‌తో మహీంద్రా థార్




ప్రసిద్ధ లలో ఒకటైన మహీంద్రా థార్ కొత్త ఫీచర్లతో అప్‌డేట్ చేసింది. దీని వేరియంట్ డాల్బీ అట్మాస్‌తో అప్‌డేట్ చేసింది కంపెనీ. దీనితో ఇది 4-ఛానల్ ఇమ్మర్సివ్ ఆడియో సిస్టమ్‌తో డాల్బీ అట్మాస్‌ను ఉపయోగించిన ప్రపంచంలోనే మొట్టమొదటి గా నిలిచింది. ఇది వాహనదారుల ప్రయాణాన్ని గతంలో కంటే మెరుగ్గా చేస్తుంది. థార్ రాక్స్‌లో డాల్బీ ఆటమ్స్ జోడించిన తర్వాత డ్రైవింగ్ మునుపటి కంటే ఎలా మెరుగ్గా మారుతుంది. ఈ ఎస్‌యూవీ థార్ రాక్స్ భారత మార్కెట్‌లో చాలా ప్రజాదరణ పొందిన మోడల్. ఈ అద్భుతమైన ఫీచర్‌ను థార్ రాక్స్ ఏఎక్స్7ఎల్ వేరియంట్‌ను మార్కెట్లోకి తీసుకొచ్చింది. కారు లోపల వినియోగదారులకు వ్యక్తిగత కచేరీ హాల్ అనుభూతిని ఇచ్చేలా ఆడియో సిస్టమ్‌ను డిజైన్ చేశారు.. మహీంద్రా థార్ రాక్స్ ఎస్‌యూవీ ఆటోమోటివ్ ప్రపంచంలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభించింది. డాల్బీ అట్మాస్ సౌండ్ టెక్నాలజీని పొందిన ప్రపంచంలోని తొలి ఎస్‌యూవీగా ఇది నిలిచింది. భారతదేశంలోని ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టంలో గానా యాప్ అనుసంధానం చేశారు. దీని ద్వారా ప్రయాణికులు సాంగ్స్‌ను వినే అవకాశం ఉంటుంది. ప్రీమియం 9-స్పీకర్ హర్మాన్ కార్డాన్ ఆడియో సిస్టంతో నాలుగు ఛానెళ్ల లీనమయ్యే ఆడియో డాల్బీ అట్మాస్ సమకూర్చింది.

**డాల్బీ అట్మాస్‌తో థార్**

మహీంద్రా థార్ దాని బలమైన నిర్మాణం, ఆఫ్-రోడింగ్‌కు ప్రసిద్ధి చెందింది. కానీ ఇప్పుడు ఇది సంగీత ప్రియులకు కూడా మొదటి ఎంపిక కానుంది. డాల్బీ అట్మాస్‌ను జోడించిన తర్వాత కారులో సంగీత అనుభవం మీరు కచేరీ హాలులో కూర్చున్నట్లుగా ఉంటుంది. మీరు నగరంలో ఉన్నా లేదా అటవీ మార్గంలో ప్రయాణం చేస్తున్నా దీనిలో అందుబాటులో ఉన్న 9-స్పీకర్ల హర్మాన్ కార్డాన్ ఆడియో సిస్టమ్ మీ ప్రతి ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మారుస్తుంది. ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ పాటల స్ట్రీమింగ్‌కు కూడా మద్దతు ఇస్తుంది. అలాగే మీరు డాల్బీ అట్మాస్ అద్భుతమైన సౌండ్ క్వాలిటీలో ఎప్పుడైనా మీరు ఇష్టమైన పాటలను వినవచ్చు.

**డాల్బీ అట్మాస్ ఫీచర్స్:**

ఇది సంగీతం, సినిమాలు, గేమింగ్‌లకు పూర్తిగా కొత్త అనుభవాన్ని అందించే టెక్నాలజీ. ఇందులో ఏదైనా వింటే మీరు ఆ వాతావరణంలో ఒక భాగమైనట్లు అనిపిస్తుంది. డాల్బీ అట్మాస్ మీ చుట్టూ ఉన్న ప్రతి బీట్‌ను తీసుకురావడం ద్వారా లీనమయ్యే అనుభవాన్ని అందిస్తుందని కంపెనీ చెబుతోంది. దీనికి సంబంధించి మహీంద్రా ఆటో, డాల్బీ అట్మోస్ మధ్య భాగస్వామ్యం ఉంది. దీని గురించి డాల్బీ లాబొరేటరీస్ సీనియర్ డైరెక్టర్ కరణ్ గ్రోవర్ మాట్లాడుతూ.. ఈ భాగస్వామ్యం పట్ల తాము చాలా ఉత్సాహంగా ఉన్నామని అన్నారు. థార్ లోని డాల్బీ అట్మోస్‌తో తాము డ్రైవింగ్ ను పూర్తిగా కొత్త స్థాయికి తీసుకెళ్తున్నాము. ఈ వాహనం మీ క్యాబిన్‌ను వ్యక్తిగతీకరించిన కచేరీ హాల్‌గా మారుస్తుంది. థార్ సాహసోపేత స్ఫూర్తిని మరింత పెంచుతుంది. మహీంద్రా, డాల్బీ కలిసి ప్రపంచ భారతీయ వినియోగదారుల అవసరాలను తీర్చే ఇన్-క్యాబిన్ టెక్నాలజీలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పాయి.

# ప్రకటన




**క్రీ.శే. కొమానపల్లి అక్కమ్మ (లేటు)**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం కేశనకుర్రు గ్రామ కాపురస్తులు మా తల్లి గారు అయిన కొమానపల్లి అక్కమ్మ గారు, భర్త సత్యం. 09-06-2023 సంవత్సరంలో కేశనకుర్రు మా ఇంటి దగ్గర సహజంగా మరణించారు. మా తల్లిగారు మరణం పంచాయతీ నందు రికార్డులలో నమోదు కాలేదు కాబట్టి దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజుల లోపు శ్రీ రెవెన్యూ డివిజనల్ అధికారి అమలాపురం వారికి గాని తహసిల్దారు ఐ.పోలవరం వారికి గాని తెలియజేయగలరు. రెవిన్యూ అధికారి వారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన జారీ చేయడమైనది

**ఇట్లు,**
**కొమానపల్లి వెంకట్రావు, తండ్రి:సత్యం,**
**కేశనకుర్రు గ్రామం,**
**డోర్ నెంబరు.1-64,**
**ఐ. పోలవరం మండలం,**
**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,**
**పిన్: 533220,**
**ఆంధ్ర ప్రదేశ్.**
**సెల్: 8179179171**

## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం..





**వెల్దుర్తి కర్నూలు జూన్ 01 (అఖండ భూమి) :** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామపంచాయతీ నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రియాశీలకమైన జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైవే టి20 డాబా లో జనసేన పార్టీ కర్నూలు జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ మెంబర్ నాయకుల బాబ్జి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సభ్యత్వంలో వివిధ గ్రామాల నాయకులు కృష్ణాపురం సత్యం రెడ్డి, మల్లేపల్లి రాజు, సురేష్, రాముడు, గోవర్ధనగిరి రవి, శేఖర్, పూలరంగడు, పుల్లగుమ్మి తిరుమలేష్ , హనుమంతు, రత్నపల్లి, మాలిక్ భాష, వెల్దుర్తి జాకీర్ భాష, బాబు, రమేష్ నర్సాపురం రామంజి, సుగుదపల్లి చిన్న, తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ప్రజా పంపిణీ రేషన్ షాపులు ప్రారంభం





**వెల్దుర్తి జూన్ 01 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు 15వ వార్డులో నూతనంగా ఏర్పాటైన ప్రజా పంపిణీ రేషన్ షాపును ఆదివారం తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు కొమిరెడ్డి పల్లె సుబ్బరాయుడు, టిడిపి మాజీ మండల అధ్యక్షులు టి బలరాం గౌడ్, తెలుగు యువత నాయకులు గుండ్రాతి సుధాకర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటైన రేషన్ షాపుల విధానాలను 2025 సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ రేషన్ షాపుల నందు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డు లబ్ధిదారులు , వికలాంగులకు, వృద్ధులకు ఇంటి దగ్గరికి పంపిణీ చేయాలని రేషన్ షాప్ దుకాణదారులకు ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తి లో తహసిల్దార్ చంద్రశేఖర వర్మ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం అమలు పరిచిన ఎండియు వాహనాలను రద్దు చేసిందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్నారు. ప్రతినెల 15 రోజులపాటు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గురు స్వామి రెడ్డి, మంజుల, జిల్లా తెలుగుదేశం నాయకులు, బొమ్మిరెడ్డి పల్లి సుబ్బరాయుడు, తెలుగుదేశం నాయకులు బలరాం గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్,రమాకాంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఏస్' మూవీ రివ్యూ




**నటీనటులు: విజయ్ సేతుపతి-రుక్మిణి వసంత్-యోగి బాబు-దివ్య పిళ్ళై-అవినాష్-పృథ్వీ తదితరులు**

**సంగీతం: సామ్ సీఎస్**

**ఛాయాగ్రహణం: కరణ్ రావత్**

**రచన-దర్శకత్వం-నిర్మాణం: ఆర్ముగ కుమార్**

తెలుగు రిలీజ్ : శ్రీ పద్మిని సినిమాస్ బి. శివ ప్రసాద్. ఓవైపు క్యారెక్టర్.. విలన్ పాత్రలతో అలరిస్తూనే అప్పుడప్పుడూ హీరోగానూ మెరుస్తుంటాడు తమిళ నటుడు విజయ్ సేతుపతి. గత ఏడాది అతడి నుంచి వచ్చిన 'మహారాజా' ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఇప్పుడతను కథానాయకుడిగా 'ఏస్' అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తమిళంతో పాటు తెలుగులోనూ ఒకేసారి విడుదలైన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.

## కథ:

బోల్ట్ కాశి (విజయ్ సేతుపతి) ఉపాధి కోసం మలేషియాకు వెళ్లి అక్కడ తనకు తగ్గ పని కోసం చూస్తుంటాడు. అతడికి అనుకోకుండా పరిచయం అయిన రుక్మిణి (రుక్మిణి వసంత్)తో అతను ప్రేమలో పడతాడు. కొన్ని రోజుల తర్వాత రుక్మిణి కూడా అతణ్ని ఇష్టపడుతుంది. ఓ సమస్యలో ఉన్న రుక్మిణిని ఆదుకోవడం కోసం పేకాట ఆడిన కాశి.. కోటి రూపాయల బకాయి పడతాడు. ఆ అప్పు తీర్చడానికి ఇంకా పెద్ద రిస్క్ చేయడానికి సిద్ధపడతాడు కాశి. ఇంతకీ అతను చేయాలనుకున్న రిస్క్ ఏంటి.. ఆ పని విజయవంతంగా పూర్తి చేశాడా.. తనతో పాటు రుక్మిణి సమస్య తీరిందా లేదా అన్నది మిగతా కథ.

## కథనం-విశ్లేషణ:

మామూలు పాత్రలను కూడా తన పెర్ఫామెన్సుతో ప్రత్యేకంగా మార్చే నటుడు విజయ్ సేతుపతి. తనకు మంచి పాత్ర.. విషయం ఉన్న కథ పడితే ఆ సినిమాను వేరే స్థాయికి తీసుకెళ్లిపోతాడు. 'మహారాజా' సినిమాలో అదే జరిగింది. పేపర్ మీద చూస్తే 'ఏస్' కథ.. సేతుపతి పాత్ర కూడా ఆసక్తికరంగానే అనిపిస్తాయి. బతుకు తెరువు కోసం వేరే దేశానికి వెళ్లి వ్యక్తి.. ఒక సమస్య నుంచి బయటపడ్డానికి తప్పు చేసి.. ఆ తర్వాత దాన్ని కవర్ చేయడానికి ఇంకా పెద్ద తప్పు చేసి పెద్ద విష వలయంలో చిక్కుకోవడం.. చివరికి తన తెలివితేటలు ఉపయోగించి మొత్తం సమస్య నుంచి బయటపడడం.. ఇదీ స్థూలంగా 'ఏస్' కథ. చిన్న నిప్పు రవ్వతో మొదలై పెద్ద కార్చిచ్చుగా మారడం.. ఈ లైన్లో నడిచే స్టోరీ ప్రేక్షకుల్లో కొంత క్యూరియాసిటీ రేకెత్తిస్తుంది. కానీ ఎగుడు దిగుడుగా సాగే కథనం వల్ల 'ఏస్' పూర్తి సంతృప్తినిచ్చే సినిమాగా రూపుదిద్దుకోలేకపోయింది. కొన్ని ఎపిసోడ్ల వరకు ఓకే అనిపించినా.. అంతిమంగా మిశ్రమానుభూతినే మిగులుస్తుంది. 'ఏస్' క్రైమ్ ఎలిమెంట్స్ చుట్టూ తిరిగే కథ. ఇందులో హీరో పెద్ద దొంగతనం చేస్తాడు. అతణ్ని పట్టుకోవడానికి ఇటు పోలీసులు.. అటు రౌడీ గ్యాంగ్ లు ప్రయత్నిస్తుండగా క్యాట్ అండ్ మౌస్ గేమ్ లాగా సినిమా నడుస్తుంది. ఐతే మలేషియా లాంటి అభివృద్ధి చెందిన దేశంలో పట్ట పగలు ఏటీఎంలో డబ్బులు నింపే వాహనం నుంచి హీరో కోట్ల రూపాయలు కొట్టేస్తాడు. అత్యున్నత స్థాయి పోలీస్ విభాగం, అధునాత టెక్నాలజీ ఉండి కూడా అతణ్ని పట్టుకోలేకపోవడమే విడ్డూరంగా అనిపిస్తుంది. కథలో అత్యంత కీలకమైన ఇలాంటి ఎపిసోడ్లు తీసేటపుడు.. సన్నివేశాలు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలి. తెర మీద జరిగేదంతా ప్రేక్షకులకు కన్విన్సింగ్ గా అనిపించాలి. కానీ ఈ సినిమాలో అవే మిస్ అయ్యాయి. హీరో చాలా సింపుల్ గా దొంగతనం చేసేస్తాడు. అంతే సింపుల్ గా పోలీసుల నుంచి తప్పించుకుంటాడు. తన కోసం పోలీసులు పెద్ద ఎత్తున వెతుకుతున్నా.. ఓ దశలో అడ్డంగా దొరికిపోయినా.. తనలో రవ్వంతైనా టెన్షన్ కనిపించదు. అలా అని అతను వేసే ప్లాన్లు ఏమైనా అద్భుతంగా ఉంటాయా అంటే అదీ లేదు. గాలి వాటంగా ఏదో చేసుకుపోతుంటాడు. ఇలా కన్వీనియెంట్ గా సన్నివేశాలు రాసుకోవడంతో 'ఏస్' ఇంపాక్ట్ తగ్గిపోయింది. కానీ సేతుపతి మాత్రం తన పెర్ఫామెన్సుతో వీలైనంతగా ఎంగేజ్ చేయడానికి ప్రయత్నించాడు. తనతో ముడిపడ్డ కొన్ని సన్నివేశాలు ఆసక్తికరంగా సాగడంతో సినిమా మరీ బోర్ అయితే కొట్టించదు. ఓవరాల్ గా 'ఏస్' ఇంపాక్ట్ తగ్గినా.. కొన్ని ఎపిసోడ్ల వరకు ఆసక్తికరంగా అనిపిస్తాయి. ప్రథమార్ధంలో వచ్చే పేకాట ఎపిసోడ్ ప్రేక్షకులను అలరిస్తుంది. ఆ ఎపిసోడ్లో ఉన్న ఉత్కంఠకు తోడు.. యోగిబాబు కామెడీ ఆకట్టుకుంటాయి. ఆరంభ సన్నివేశాలు సాధారణంగా అనిపించినా.. ఈ ఎపిసోడ్ దగ్గర కథనం ఊపందుకుంటుంది. ఆ తర్వాత కథలో అనేక మలుపులు వస్తాయి. దొంగతనం ఎపిసోడ్ అంత కన్విన్సింగ్ గా లేకపోయినా.. చివరి అరగంటలో రేసీగా సాగే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. క్లైమాక్సే సినిమాకు బలం. ఆఖర్లో హీరో ఆడే గేమ్ ప్రేక్షకులకు కిక్కిస్తుంది. చివరికి హీరో గెలుస్తాడు అన్నది కామనే అయినా.. ఇక్కడ కూడా కన్వీనియెంట్ గా సన్నివేశాలను రాసుకున్నా.. క్లైమాక్స్ మెప్పిస్తుంది. దర్శకుడు ఆఖర్లో చూపించిన షార్ప్ నెస్.. కథనంలో వేగం ముందు కూడా ఉండి ఉంటే 'ఏస్' జనరంజకమైన సినిమా అయ్యుండేది. రెండున్నర గంటలు ఏదో అలా టైంపాస్ చేయాలనుకుంటే.. విజయ్ సేతుపతి పెర్ఫామెన్స్ చూడాలనుకుంటే 'ఏస్'పై ఓ లుక్కేయొచ్చు కానీ.. అంతకుమించి ఆశిస్తే కష్టం.

## నటీనటులు:

సేతుపతి నటనకు వంకలు పెట్టడానికేమీ లేదు. బలహీనమైన కథను వీలైనంత మేర నిలబెట్టడానికి అతను కృషి చేశాడు. ఎక్కువ హడావుడి చేయకుండానే ప్రభావవంతంగా నటిస్తూ ప్రేక్షకులను ఎంగేజ్ చేశాడు సేతుపతి. హీరోయిన్ రుక్మిణి వసంత్ ఓకే. కొన్ని సన్నివేశాల్లో కళ్లతో బాగా నటించింది. యోగిబాబు కామెడీ సినిమాలో పెద్ద రిలీఫ్. తన మార్కు నటనతో నవ్వించాడు. దివ్యా పిళ్ళై కూడా బాగానే చేసింది. సీనియర్ నటుడు పృథ్వీ పాత్ర గందరగోళంగా అనిపిస్తుంది. ఆ పాత్రను సరిగా తీర్చిదిద్దలేదు. తన నటన పర్వాలేదు. 'కేజీఎఫ్' ఫేమ్ అవినాష్.. మిగతా నటీనటులంతా మామూలే.

## సాంకేతిక వర్గం:

టెక్నికల్ గా 'ఏస్' ఏమంత గొప్పగా అనిపించదు. సామ్ సీఎస్ పాటలు పెద్దగా ఆకట్టుకోవు. నేపథ్య సంగీతం మాత్రం సన్నివేశాలను కొంతమేర ఎలివేట్ చేసింది. కరణ్ రావత్ సినిమాటోగ్రఫీలో మెరుపులేమీ లేవు. నిర్మాణ విలువలు పర్వాలేదు. శ్రీ పద్మిని సినిమాస్ బి. శివ ప్రసాద్ తెలుగు లో రిలీజ్ చేసారు . రైటర్ కమ్ డైరెక్టర్ ఆర్ముగ కుమార్ రాసుకున్న కథలో విషయం ఉన్నా.. దాన్ని తెర మీద సరిగా ఎగ్జిక్యూట్ చేయలేకపోయాడు. థ్రిల్లర్ కథలకు రేసీ స్క్రీన్ ప్లే.. పకడ్బందీ సీన్లు ఉంటేనే పండుతాయి. ఆర్ముగ కుమార్ చాలా వరకు కన్వీనియెంట్ రైటింగ్ తో సినిమా గ్రాఫ్ తగ్గించేశాడు. కొన్ని ఎపిసోడ్ల వరకు అతను మెప్పించినా.. ఓవరాల్ గా అతడికి యావరేజ్ మార్కులే పడతాయి.

**చివరగా: ఏస్.. సోసో థ్రిల్లర్**



రేటింగ్ - 2.5/5

## ప్రియదర్శి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడా?

ప్రియదర్శి నటుడిగా ఏస్థాయికి చేరాడు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఇండస్ట్రీలో ఎదిగాడు. 'పెళ్లి చూపులు' తో లైమ్ లైట్ లో కి వచ్చిన తొలి సినిమాతోనే మంచి కమెడి యన్ గా గుర్తింపు దక్కించుకున్నాడు. ఒక్క సక్సస్ అతడి జీవితాన్నే మార్చేసింది. నాటి నుంచి నేటి వరకూ ప్రియదర్శి ఖాళీగా ఉన్న రోజు లేదు. నటుడిగా అంత బిజీ అయ్యాడు. అతడు నటించిన సినిమాలు ఏడాదికి నాలుగైదు సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. కమెడియన్ గా ఓ స్థాయికి వెళ్లిపోవడంతో ప్రధాన పాత్రలకు ప్రమోట్ అయ్యాడు. స్టార్ హీరోలకు ఫ్రెండ్ క్యారెక్టర్లో చాలా సినిమాలు పోషించడాడు. 'మల్లేషం' తో హీరోగానూ టర్న్ అయ్యాడు. ఇటీవలే 'కోర్టు' తో మంచి బ్రేక్ అందుకున్నాడు. ఈ సినిమా భారీ లాభాలు తెచ్చి పెట్టింది. నటుడిగా మరో మెట్టు పైకి ఎక్కాడు. ఆ వెంటనే 'సారంగపాణి జాతకం' అంటూ మరో సినిమాతోనూ అలరించాడు. దీంతో ఇండస్ట్రీలో అల్లరి నరేష్ ప్లేస్ ను ప్రియదర్శి రీప్లేస్ చేస్తున్నాడా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రియదర్శి బాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నట్లు ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది. బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు హీరోగా సుజిత్ సర్కార్ ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో ఇద్దరు హీరో లు కాగా ఓ రోల్ కు రాజ్ కుమార్ రావ్ ని ఎంపిక చేయగా మరో పాత్రకు ప్రియదర్శితో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మరి ఇందులో నిజమెంతో తెలాలి. ప్రియదర్శ్ ఇంతవరకూ బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో ఇది మంచి అవకాశమే. నటుడిగా అతడి ఇమేజ్ బాలీవుడ్ పాకుతుంది. హిందీ చిత్రమైనా ప్రియదర్శి ఉంటే తెలుగులోనూ మార్కెట్ చేయొచ్చు. డబ్బింగ్ చేసి రిలీజ్ చేస్తే ప్రియదర్శి ఇమేజ్ తో ఇక్కడా వర్కౌట్ అవుతుంది. ఆ ప్రణాళికలో భాగంగానే ప్రియదర్శిని బాలీవుడ్ మేకర్స్ తెరపైకి తెస్తున్నారు. ఇప్పటికే బాలీవుడ్ 'వార్ 2'లో ఎన్టీఆర్ నటిం చడంతో? తెలుగులో పెద్ద ఎత్తున బిజినెస్ జరుగుతోన్న సంగతి తెలిసిందే.



## 50 వయసులో దడ పుట్టిస్తున్న సుష్!



1994లో మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకున్న సుష్మితా సేన్ ఆ తర్వాత నటనలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కింగ్ నాగార్జున సరసన రక్షకుడు (1996) చిత్రంలోకథానాయికగా నటించింది. అదే ఏడాదిలో దస్తక్ తో హిందీ సినిమాల్లోకి ప్రవేశించింది. బివి నంబర్ 1, ఫిల్హాల్, మై హూ నా వంటి చిత్రాలలో తన బలమైన పాత్రలతో మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంది. అందాల రాణిగా కిరీటం అందుకున్న సిస్మితాసేన్ బహుముఖ ప్రజ్ఞావంతురాలు. అయితే సుస్మితాసేన్ ప్రతిసారీ ఎఫైర్ మ్యాటర్స్ తో మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది. ప్రేమాయణాలు, బ్రేకప్ లు సుష్ కి కొత్తేమీ కాదు. లైఫ్ లో పెళ్లి మ్యాటర్ ఎత్తకుండా డేటింగులతో టైమ్ స్పెండ్ చేసిన సుస్మితాసేన్ చివరిగా మోడల్ రోహ్మన్ షాల్ తో డేటింగ్ చేసింది. ఆ తర్వాత బిజినెస్ మేన్, ఐపీఎల్ ఫౌండర్ లలిత్ మోడీతో డేటింగులో ఉన్నానని ప్రకటించినా కానీ, ఇంతలోనే అది బ్రేకప్ అయింది. ఇటీవల జియో హాట్‌స్టార్‌లో ప్రసారం అవుతున్న %ుు% సిరీస్ ఆర్యతో సుష్ నటిగా తిరిగి వచ్చింది. తన కుటుంబాన్ని రక్షించుకోవడానికి ప్రమాదకరమైన నేరాల ప్రపంచాన్ని ఢీకొట్టే తల్లిగా తన పాత్ర విమర్శకుల ప్రశంసలను పొందింది. ఆర్యతో నటనలోకి రీఎంట్రీ అదరగొట్టేయడమే కాకుండా ప్రతిష్ఠాత్మక ఎమ్మీ అవార్డులలో నామినేషన్ సహా అంతర్జాతీయ గుర్తింపును కూడా పొందింది. సుస్మితాసేన్ ఎప్పటికీ స్టైల్ ఐకాన్‌గా అభిమానుల హృదయాల్లో నిలిచి ఉంది. ఏదైనా రెడ్ కార్పెట్ ఈవెంట్ అయినా, పబ్లిక్ ఈవెంట్ అయినా సుస్మితాసేన్ లుక్ గురించి చర్చ సాగుతుంది. తాజాగా సుస్మిత బ్లాక్ కలర్ డిజైనర్ శారీలో ప్రత్యక్షమైంది. ఈ డిజైనర్ లుక్ యువతరం గుండెల్లో గుబులు రేపింది. అయితే సుస్మితాసేన్ వయసు 50. ఈ వయసులోను 20 మైనస్ అమ్మాయిలా కనిపిస్తూ సుష్ గుబులు పెంచుతోంది. ప్రస్తుతం ఈ బ్లాక్ శారీ లుక్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది.

## గిచ్చామకు.. అంటూ భైరవం నుంచి మరో మాస్ బీట్




తెలుగు సినీ ప్రేక్షకులను ఊరిస్తోన్న మాస్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'భైరవం' ప్రమోషన్స్‌కు కొత్త ఊపొస్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ వంటి మూడు పాపులర్ హీరోలు ఒకే ఫ్రేములో కనిపించనున్న ఈ భారీ మాస్ ఎంటర్టైనర్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ట్రైలర్ సూపర్ రెస్పాన్స్ తెచ్చుకోగా, తాజా గా రిలీజ్ చేసిన మాస్ ఫోక్ సాంగ్ 'గిచ్చమాకు' సినిమాపై మరింత క్రేజ్ పెంచుతోంది. శ్రీచరణ్ పాకల స్వరపరిచిన ఈ పాట మాస్ ఆడియెన్స్ ను కుదిపేస్తోంది. ధనుంజయ్ సీపాన, సౌజన్య భాగవతుల గాత్రంలో ఈ పాటకు ప్రత్యేకమైన జోష్, ఎనర్జీ అందింది. మాస్ బీట్‌లకు ఆకట్టుకునే లిరిక్స్ తో పాటు మెలోడీ టచ్ ఉన్న నేపథ్యం ప్రేక్షకుల్ని థియేటర్లలో డాన్స్ చేయించడమే కాకుండా టిక్‌టాక్, రీల్స్‌తో ట్రెండ్ అయ్యేలా తయారైంది. ఈ పాట విజువల్స్ కూడా అలరిస్తున్నాయి. బెల్లంకొండ శ్రీనివాస్, అదితి శంకర్ జంటగా చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్పులు సినిమాకే హైలైట్ అవుతాయని అర్థమవుతుంది. ఈ పాటలోని పల్లవి నుంచి చరణం వరకు క్యాచీ మూమెంట్స్ అన్ని కూడా థియేటర్స్ లో విజిల్స్ వేయించేలా ఉన్నాయి. సినిమా మాస్ ఆడియెన్స్‌కి పండగగా మారేలా చేస్తుందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. అలాగే ఈ పాటే సినిమాలోని మాస్ మూమెంట్స్‌కు ఓ టర్నింగ్ పాయింట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. విజయ్ కనకమేడల డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ రూరల్ యాక్షన్ డ్రామా భారీ స్థాయిలో నిర్మితమవుతోంది. %ఖఖ% రాధామోహన్ నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం మే 30న గ్రాండ్ గా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, పోస్టర్లు సినిమాపై బజ్ ని పెంచగా, లేటెస్ట్ గా ఈ పాటతో మాస్ జనాల హైప్ రెగ్యులర్‌గానే ట్రాక్‌లోకి వచ్చింది. ఈ పాట విడుదల తర్వాత, మిగతా ప్రమోషన్లను మరింత వేగవంతం చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. సినిమా స్టోరీలైన్, మల్టీ స్టార్ కాంబినేషన్, మ్యూజిక్ మాస్ ఎలిమెంట్స్‌తో భైరవం సినిమా వేసవి థియేటర్లలో మాస్‌కి ఫెస్టివల్‌గా మారనుందని అనిపిస్తోంది. 'గిచ్చమాకు' పాటకు వచ్చిన రెస్పాన్స్ చూస్తే, బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా హవా చూపడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. మరి సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఓపెనింగ్స్ ఎలా ఉంటాయో చూడాలి

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomiteluguddaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559